నిజం News
Voice of Truth

# నిజం చెప్తుతాం

Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 22-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:51 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## నడాలో శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయంపై దాడి

రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.

## ప్రధాని మోదీతో సమావేశమైన అమెరికా ఉపాధ్యక్షుడు

- భారత పర్యటనకు విచ్చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు
- నేడు అక్షర్ ధామ్ ఆలయ సందర్శనతో జేడీ వాన్స్ పర్యటన ప్రారంభం
- అంతర్జాతీయ అనిశ్చితి నేపథ్యంలో మోదీ-వాన్స్ భేటీకి ప్రాధాన్యత



నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు విచ్చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు నేతల మధ్య ఈ భేటీ ఏకాంతంగా జరిగింది. అమెరికా–చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతున్న ప్రస్తుత అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.నేతల భేటీ అనంతరం ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య చర్చలు జరిగాయి. ఇరు దేశాలకు ప్రయోజనం చేకూర్చే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా భారత్, అమెరికా మధ్య చర్చలు ఇప్పటికే కీలక దశకు చేరుకున్నాయి. ఈ సమయంలోనే ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగడం గమనార్హం. భారతీయ వస్తువులపై గతంలో ఉన్న 10 శాతం సుంకానికిఅదనంగా మరో 26 శాతం సుంకాన్ని విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రస్తుతం ఈ కొత్త సుంకాలను 90 రోజుల పాటు విరామం ఇచ్చారు. ఈ విరామ కాలాన్ని ఇరు పక్షాలకు లాభదాయకమైన (విన్–విన్) వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు లభించిన అవకాశంగా ఆర్థికవేత్తలు పరిగణిస్తున్నారుప్రధాని మోదీ, జేడీ వాన్స్‌ల భేటీ అనంతరం ఈ వారంలోనే రంగాల వారీగా వాణిజ్య చర్చలు జరగనున్నాయని న్యూఢిల్లీలోని ఒక అధికారి తెలిపినట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. మే నెలాఖరు నాటికే వాణిజ్య చర్చలను ముగించాలనే కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకునే అవకాశం ఉందని కూడా ఆ నివేదిక పేర్కొంది. త్వరలో ఐఎంఎఫ్ సమావేశం కోసం వాషింగ్టన్ వెళ్లనున్న భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అక్కడ అమెరికా ఉన్నతాధికారులతో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు

## జపాన్‌లోని ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో

# తెలంగాణలో పెట్టుబడులు

- జపాన్‌లోని ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం పర్యటన
- జపాన్ కంపెనీలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన సీఎం.
- ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు.
- ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్ జోన్, మూసీ అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టుల ప్రస్తావన.



తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎక్స్‌పోలోని భారత పెవిలియన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఒసాకా ఎక్స్‌పో వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను వివరించారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన ప్రభుత్వం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను ఉత్పత్తి కేంద్రంగా మార్చుకోండి" అంటూ జపాన్ కంపెనీలను సీఎం సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ, జపాన్ మధ్య చారిత్రక స్నేహ బంధాన్ని బలమైన భాగస్వామ్యంగా మార్చుకుందామని, నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తుకు బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మిస్తున్నామని, ఇది పర్యావరణ హితం, ఇంధన సామర్థ్యం, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీకి కేంద్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ నిర్మిస్తున్న 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్టును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా 55 కిలోమీటర్ల మేర అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి టోక్యో, ఒసాకా నగరాల అనుభవాలు స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే తనదైన ముద్ర వేసిందని, ఇప్పుడు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ మాట్లాడుతూ, యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని, ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను పెంచుతుందని అన్నారు.ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ద్వారా రాష్ట్ర సాంస్కృతిక వైభవం, పర్యాటక ఆకర్షణలు, పారిశ్రామిక ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. ఈ వేదిక ద్వారా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎన్నికల సంఘం రాజీపడింది..

- మహారాష్ట్ర ఎన్నికల ఓట్ల లెక్కింపుపై తీవ్ర ఆరోపణలు
- రెండు గంటల్లో 65 లక్షల ఓట్లు పోలవడం అసాధ్యమని వ్యాఖ్య
- విదేశీ గడ్డపై రాహుల్ విమర్శలపై మండిపడ్డ బీజేపీ
- లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరుపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికాలోని బోస్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈసీఐ రాజీపడిందని, ఎన్నికల నిర్వహణ వ్యవస్థలో స్పష్టమైన లోపాలు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఓటింగ్ సరళిని రాహుల్ గాంధీ ఉదాహరణగా చూపించారుమహారాష్ట్రలో అర్హులైన వయోజనుల సంఖ్య కంటే ఎక్కువ ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 5:30 గంటలకు ఈసీఐ వెల్లడించిన ఓటింగ్ శాతానికి, ఆ తర్వాత 7:30 గంటల సమయానికి మధ్య దాదాపు 65 లక్షల ఓట్లు అదనంగా నమోదయ్యాయి. కేవలం రెండు గంటల్లో ఇన్ని ఓట్లు పోలవడం భౌతికంగా అసాధ్యం" అని రాహుల్ అన్నారు. ఒక ఓటరు ఓటు వేయడానికి కనీసం 3 నిమిషాలు పడుతుందని, ఆ లెక్కన చూసినా అర్ధరాత్రి దాకా పోలింగ్ జరగాల్సి ఉంటుందని, కానీ అలా జరగలేదని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియోగ్రఫీని తాము కోరితే, ఈసీఐ నిరాకరించడమే కాకుండా, అసలు వీడియోగ్రఫీని అడిగే అవకాశం లేకుండా చట్టాన్ని మార్చిందని కూడా ఆయన ఆరోపించారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా స్పందించింది. బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ మరోసారి 'భారత్ బద్నాం యాత్ర', 'ఇండియా అబ్యూస్ యాత్ర' చేస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘంపై దాడి చేస్తూ, విదేశాల్లో భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం భారత ఎన్నికల వ్యవస్థను, ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రశంసించారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేశవన్ ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు ఆయన అవగాహనారాహిత్యాన్ని తెలియజేస్తున్నాయని అన్నారు.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల నుంచి

# ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు ఉత్తర్వులు జారీ
- తెలంగాణ నుంచి జస్టిస్ సురేందర్ మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ
- ఆంధ్రప్రదేశ్ నుంచి జస్టిస్ మన్మథరావు కర్ణాటక హైకోర్టుకు బదిలీ
- అధికారికంగా ఖరారైన న్యాయమూర్తుల బదిలీలు



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో పనిచేస్తున్న ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ జరిగింది. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుల ఆధారంగా ఈ బదిలీలను ఖరారు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ప్రకారం, తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక న్యాయమూర్తి ఇతర రాష్ట్రాల హైకోర్టులకు బదిలీ అయ్యారు.తెలంగాణ హైకోర్టులో సేవలందిస్తున్న న్యాయమూర్తులలో జస్టిస్ కె. సురేందర్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ పి. శ్రీసుధను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కె. మన్మథరావును కూడా కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. ఈ బదిలీలకు సంబంధించి సుప్రీంకోర్టు కొలీజియం గతంలో సిఫార్సులు చేసింది. తాజాగా అధికారిక ఉత్తర్వులు వెలువడటంతో ఈ ప్రక్రియ పూర్తయింది. బదిలీ అయిన న్యాయమూర్తులు త్వరలో తమ కొత్త బాధ్యతలను స్వీకరించే అవకాశం ఉంది.కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు హేమంత్ చందన్ గౌడ్‌ను మద్రాస్ హైకోర్టుకు, కృష్ణన్ నటరాజన్‌ను కేరళకు, సంజయ్ గౌడ్‌ను గుజరాత్‌కు, దీక్షిత్ శ్రీకృష్ణ శ్రీపాద్‌ను ఒడిశా హైకోర్టుకు బదిలీ చేశారు.

# నేడు తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు...

- ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు మంగళవారం విడుదల
- మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా విడుదల
- కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు
- మార్చి 5 నుంచి 25 వరకు జరిగిన పరీక్షలు
- 9.5 లక్షల మందికి పైగా హాజరు

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను మంగళవారం (ఏప్రిల్ 22న) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ఫలితాలను విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఫలితాల విడుదలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది.

## పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ మరణం ఎంతో బాధ కలిగించింది

- క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత
- సంతాపం తెలియజేసిన భారత ప్రధాని నరేంద్ర మోదీ
- భారతీయుల పట్ల పోప్ ఫ్రాన్సిస్ ప్రేమ, ఆప్యాయత ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని వెల్లడి

పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల తాను తీవ్ర దుఃఖానికి గురయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ విచారకర సమయంలో ప్రపంచ క్యాథలిక్ సమాజానికి తన హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ సేవలను, ఆయనలోని గొప్ప గుణాలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్మరించుకున్నారు.ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో పోప్ ఫ్రాన్సిస్ కరుణ, వినయం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా ఎప్పటికీ నిలిచిపోతారని మోదీ అన్నారు. చిన్నతనం నుంచే ఏసుక్రీస్తు ఆశయాలకు అనుగుణంగా జీవించేందుకు తనను తాను అంకితం చేసుకున్నారని గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాల ప్రజలకు ఆయన ఎనలేని సేవ చేశారని, కష్టాల్లో ఉన్నవారికి ఆశాకిరణంగా నిలిచారని ప్రధాని కొనియాడారు.తాను పోప్ ఫ్రాన్సిస్‌తో జరిపిన సమావేశాలను ఎంతో అభిమానంతో గుర్తుంచుకుంటానని ప్రధాని మోదీ తెలిపారు. సమగ్రమైన అభివృద్ధి పట్ల పోప్‌కు ఉన్న నిబద్ధత తనను ఎంతగానో ఆకట్టుకుందని, స్ఫూర్తినిచ్చిందని వివరించారు. భారత ప్రజల పట్ల పోప్ ఫ్రాన్సిస్ చూపిన ప్రేమ, ఆప్యాయత ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని మోదీ పేర్కొన్నారు.

# జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం






## - భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 21(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని వడపర్తి,బిఎన్.తిమ్మాపురం,హన్మాపురం గ్రామాల్లో ఏఐసీసీ,పీసీసీ,డీసీసీ పిలుపు మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాలతో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని,రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, అహింస,శాంతి సిద్ధాంతాలను అలవర్చుకోవాలని, మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్,భువనగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు,మండల నాయకులు కోట మహేందర్,గ్రామశాఖ అధ్యక్షులు జిన్న సత్తయ్య,పిన్నం శ్రీశైలం, తుమ్మేటి వెంకటేష్, ఉడత ధనకోటి,ఎర్ర మహేష్,ముదుగుల ఆనంద్,సిలువెరి శ్రీను, శానూర్,పిన్నం రాజు,పాండు,నరసింహ,ధర్మారెడ్డి,కృష్ణ,బాలమ్మ, దేవేందర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి



మాడుగులపల్లి మండలం ఏప్రిల్ 21 (నిజం చెప్తాం) మాడుగులపల్లి మండలంలో అనారోగ్యంతో మృతి చెందిన పేరు మల్ల రవి వారి ఆర్థిక దేహానికి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి పుల్లెంలో సైదులు జిల్లా నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏ వెంకన్న నరేష్ జానకి రాములు నిరంజన్ శీను గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చివరి గింజ వరకు కొంటాం : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



తుర్కపల్లి, ఏప్రిల్ 21(నిజం చెపుతాం) : వరి ధాన్యం ని చివరి గింజ వరకు కొంటామని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో మండలం లోని పల్లెపహాడ్, పెద్దతండా, గందమల్ల గ్రామలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలను సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అలాగే కేంద్రం నిర్వాహకులకు ఎలాంటి పొరపాట్లు జరకూడదు అని తాగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మెన్ చైతన్య మహేందర్ రెడ్డి,మాథర్ డైరీ చేర్మన్ మధుసూదన్ రెడ్డి,పి ఏ సి ఎస్ చేర్మన్ నర్సింహా రెడ్డి,తహసీల్దార్ దేశ్య నాయక్,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి,పి ఏ సి ఎస్ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి,మండల అధ్యక్షులు శంకర్ నాయక్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల అయిలయ్య,పల్లెపహాడ్ మాజి సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి,మాజి ఎంపీటీసీ మోహన్ బాబు,నాయకులు రామగోని వెంకటేష్ గౌడ్,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,సముద్రాల వెంకటేష్,బాలు యాదవ్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...



మునుగోడు ఏప్రిల్ 21 (నిజం న్యూస్): మునుగోడు మండలం ఎలగలగూడెం గ్రామానికి చెందిన దొంకలి లింగస్వామి అనే యువకుడికి ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతొ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన 16000 చెక్ ని ఈ రోజు వెలగలగూడెం గ్రామంలో లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు అందజేసిన నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తీర్పారి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు అవగాహన కల్పించిన సీనియర్ సిటిజన్స్



ఆలేరు ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం మరియు నియమావలి సంబందించిన ఫ్లెక్సీ,పోస్టర్,కరపత్రాల ఆవిష్కరణ రాఘవాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అతికించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఆలేరు మండల శాఖ అధ్యక్షులు చింతకింది మల్లయ్య,జిల్లా ఎగ్జిక్యూట్ నెంబర్ బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,కొలనుపాక గ్రామ అధ్యక్షులు గాదె రాజిరెడ్డి లు మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లలే పోషణ కల్పించి ఏ లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. వృద్ధాశ్రమంలో చేర్పించవద్దని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కూరెళ్ళ,తిరుమల చారి,సంగు రవీందర్,యాట రాములు,శీలం రాంరెడ్డి,బండ పాపయ్య,నమిలె రాజయ్య,బండ ఐలయ్య,కల్లూరి రామిరెడ్డి,పసుపు నూరి రవీందర్,మేకల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి... గాదె మధుసూదన రెడ్డి

బాపట్ల (నిజం చెపుతాం)వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇంకొల్లు మండల కేంద్రంలో రైతులతో కలసి భారీ ర్యాలీతో స్థానిక తహసిల్దార్ కార్యాలయము నందు రైతుల పడుతున్న ఇబ్బందులు గూర్చి వినతి పత్రం అందజేశారు కూటమి ప్రభుత్వం ఎలక్షన్ హామీలలో భాగంగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మిర్చి, పొగాకు,శనగ,వరి,పత్తి, మొక్కజొన్న మరియు తదితర పంటలకు గిట్టుబాటు ధర లేక కొనేవారు లేక రైతు ఆరుకాలం చెమటోడ్చి కష్టపడి పండించిన పంటను అమ్ముకోవటానికి నానా ఇబ్బందులు పడుతుంటే ఈ కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తూ రైతులు ఆత్మహత్యలకు పాల్పడుచున్న చోద్యం చూస్తూ వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షాన పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుండి అనేకమంది నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# లయన్ ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికైన పోలోజు శ్రీనివాస్ చారి



చౌటుప్పల్,ఏప్రిల్ 21(నిజం చెపుతాం):లయన్ ఇంటర్నేషనల్ 320ఈ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా చౌటుప్పల్ విద్యానగర్ కు చెందిన పోలోజు శ్రీనివాస్ చారి ఎన్నికయ్యారు. నల్గొండలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల ఈ ఎన్నికను ప్రకటించారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ లో 2015 లో శ్రీనివాస ఆచారి సభ్యుడిగా చేరారు. ఇప్పటివరకు లైన్స్ క్లబ్ కోశాధికారిగా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పదవులు నిర్వహించారు. లయన్స్ డిసి మెంబర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సాంస్కృతిక కార్యదర్శిగా,శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ గా,శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో "దేవి కేబుల్" నిర్వహిస్తూ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా తనను ఎన్నిక చేసినందుకు డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాలకు,లయన్స్ సభ్యులందరికీ పోలోజు శ్రీనివాసాచారి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయండి



## -ఏఐవైఎఫ్

వలిగొండ ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)మండలం కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహచారి సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ ఏప్రిల్ 29న యాదగిరిగుట్టలో లక్కీ ఫంక్షన్ హాల్ లో జరుగు జిల్లా రెండోవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని క్యాన్సర్లా పట్టి పీడిస్తున్న అవినీతి లంచగొండి తనాన్ని రూపుమాపడానికి అవినీతి అంతం - ఏఐవైఎఫ్ పంతంగా శపథం చేసి నిర్విరామ పోరాటాలను కొనసాగిస్తున్నది. విద్య, వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం పదివేల కిలోమీటర్లు సైకిళ్లపై రాష్ట్రం నలువైపుల జాతా నిర్వహించింది. ప్రాణాంతక గుట్కా, పాన్ పరాగ్ ల నిషేధం కోరుతూ గుట్కా తినకు - గుటుక్కు మనకు అని ప్రచారోద్యమంతో పోరుసల్పింది. గుండాయిజం, రౌడీయిజం నశించాలని, నైతిక విలువలు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఫ్యాక్షనిస్టులకు సీట్లు ఇవ్వొద్దు - ఓట్లు వెయ్యొద్దు అనే సామాజిక బాధ్యతను యువతకు గుర్తు చేస్తూ ప్రచారం ఆందోళనలు నిర్వహిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడిగే సుదర్శన్, పవన్ కుమార్, నరేష్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండల స్థాయి అవగాహన సదస్సు



## - జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి పారదర్శకంగా భూభారతి

డిండిఏప్రిల్ 21 నిజం చెపుతాం:డిండి మండల కేంద్రములో తహసీల్ కార్యాలయ ఆవరణలో నేడు ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారము రోజు డిండి మండలంలో జిల్లాలోని వివిధ గ్రామ పంచాయటిలా రైతులతో ఈ భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ భూభారతి చట్టంపై నూతన విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పొందవచ్చునన్నారు. జూన్ 2 నుండిఆన్లైన్లోభూభారత్ చట్టంపోర్టల్ పని చేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ సేవలో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుంది అన్నారు. సాదా బైనా మాకు సంబంధించిన అన్నింటి వివరాలు భూభారతి చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన భూముల విషయాలపై చట్టం పారదర్శకంగా పనిచేస్తుందని వారు వివరించారు. దీంతో అన్ని వర్గాలకు సంబంధించిన రైతులకు న్యాయం చేకూరుతుందని వారు వ్యాఖ్యానించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోపరుచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ రెవెన్యూ డివిజినల్ అధికారి రమణారెడ్డి, తాసిల్దార్ అంబటి ఆంజనేయులు , వ్యవసాయ మండల అధికారి రహేన తహసీల్దార్ సిబ్బంది, రైతులు పలు శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్వేల్ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





సంస్థాన్ నారాయణపురం,సర్వేల్,ఎప్రేల్ 21,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో మంచినీటి సమస్య తీరింది. ఈ నేపథ్యంలో గ్రామంలో మంచినీటి అవసరాలకు స్టార్టర్,మోటార్,పైపులు వైరు,ఇతర బోర్ల అవసరాలకు పైపులు సర్వేలు గ్రామానికి ఇప్పించారు. తమ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించినందుకుగాను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సర్వేలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్,మాజీ సర్పంచ్ మనుపాటి సతీష్,దేవాలయ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి,ఏళ్ళంకి చంద్రయ్య,చిలకరాజు రాజు,శంకర్ రెడ్డి,సుక్క స్వామి,బోల్లమల్ల సత్యనారాయణ,బాజ అంజయ్య,షేక్ అజాజ్,చిలకరాజు శివ,బాలగొని నరేష్,ఎళ్లంకి రాజు,పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్,కరోబార్ ఈశ్వర్,తదితరులు,పాల్గొన్నారు.

# యువకుని అదృశ్యం...



చౌటుప్పల్,ఏప్రిల్ 21(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కుంట్లగూడం గ్రామానికి చెందిన యువకుడు అదృష్యమైన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సీఐ జి.మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం కుంట్లగుడం గ్రామానికి చెందినకానుగు శ్రీకాంత్(27)వృత్తి ఫోటోగ్రాఫర్గా పనిచేస్తున్నాడు. 20.04.2025న సాయంత్రం 6:15 గంటలకు శ్రీకాంత్ మరియు అతని భార్య కానుగు విజయలక్ష్మిలు ఇద్దరు కలిసి చౌటుప్పల్ పట్టణంలోని ఆమె తల్లిగారి ఇంట్లో దింపాడు. అతడు తిరిగి తాను కుంట్లగూడెం వెళ్తున్నానని చెప్పి వెళ్లినాడు. ఆ తర్వాత అతడు కుంట్లగూడెం చేరుకోలేదు. అతని ఫోన్ నంబర్లు,70131 08903 మరియు 9603476688 లకు కాల్ చేసినప్పుడు,ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడింది. ఈ విషయం పై అతని సోదరుడు కానుగు సాయి చుట్టుపక్కల మరియు బంధువుల ఇళ్లలో వెతికాడు. కానీ ఫలితం లేదు. అతని వివరణాత్మక వివరాలు 5.9 ఫీట్లు,నలుపు రంగు,అతను లేత నీలం రంగు చొక్కా,తెల్ల ప్యాంటు ధరించాడు. అందువల్ల అతను పైన పేర్కొన్న విషయంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# రైతన్నల కన్నీరు తీర్చేందుకే భూ భారతి చట్టం





**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**
**-రాజపేట లో భూ భారతి అవగాహన సదస్సు**
**- హజరైన కలెక్టర్ హనుమంత్ రావు**

రాజపేట, ఏప్రిల్21(నిజంచెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ప్రజలకు చుట్టం అని, భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. రాజపేట మండల కేంద్రం రైతు వేదిక వద్ద సోమవారం భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి పాల్గొని రైతులకు ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ. భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించి అమల్లోకి తీసుకువచ్చారన్నారు. ఈ చట్టంలోని అంశాలను రైతులకు చేరవేయాలని అవగాహన సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ప్రజాపాల రాగానే ఈ ధరణి ని బంగాళాఖాతంలో కలిపి మీ అందరికీ వెసులుబాటుగా సులభతరంగా మీ భూ చట్టం మీ భూ హక్కులు మీకు ఉండే విధంగా మార్పులు తీసుకొస్తా అని మాట ఇచ్చి మాట మీద నిలబడే వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.గతంలో భూమికోసం భుక్తి కోసం కొట్లాడి చరిత్ర ఉందని, ఇప్పుడు అలా ఉండొద్దని ముఖ్యమంత్రి ఆలోచన చేసి తెచ్చిందే ఈ భూభారతి అని దీని మీద అవగాహన కల్పించడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పాసుబుక్కులు ఇచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం గ్రామంలో ప్రతి సంవత్సరం సవరించిన భూ రికార్డులు ఎప్పటికప్పుడు హక్కుదారుల వివరాలు ప్రదర్శిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ. ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణి సమస్యలు తొలగించి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీనివల్ల ప్రతి ఒక్కరి భూ సమస్యలకు కలుగుతుందన్నారు. ధరణిలోని సమస్యలను దాని ద్వారా నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. ఎలాంటి అధికారాలు హక్కులు లేకుండా ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని, ప్రతి ఒక్కరూ కోర్టుకు వెళ్ళనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని కలెక్టర్ తెలిపారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేలా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మధుర డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల, తాసిల్దార్ అనిత, ఎంపీ ఓ కిషన్, ఏవో పద్మజ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విట్టల్ నాయక్, బాలరాజు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, బీసీ సంఘం నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్, ఇంజ నరేష, బల్ల మహేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ప్రైవేటు విద్యా సంస్థల వేట

**- అడ్మిషన్స్ కోసం పరుగులు**
**ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి**

మచిలీపట్నం, ఏప్రిల్ 21,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో పదవ తరగతి పరీక్షలు అయిపోయాయి.మిగతా తరగతుల పరీక్షలు అయిపోవచ్చాయి.మరో రెండు రోజుల్లో బడి పిల్లలకు వేసవి సెలవలు ప్రారంభం కాబోతున్నాయి.పాఠశాలలు తిరిగి జూన్ రెండవ వారంలో కానీ తెరుచుకోవు.అలిసిపోయిన శరీరాలను,పరీక్షల కోసం పగలు రాత్రి అనక కష్టపడిపోయిన విద్యార్థులు కాస్త సేద తీరడానికి వేసవి సెలవలు బాగా ఉపయోగ పడతాయి.వేసవి సెలవుల్లో చక్కగా భందువుల ఇళ్లకు వెళ్లి విద్యార్థులు హాయిగా గడుపుతారు.అలాగే పుణ్యక్షేత్రాలకు,విహారయాత్రలకు సైతం పరుగెడతారు.వేసవి సెలవుల్లో అన్నివిధాలుగా సరదాలు తీర్చుకొని తిరిగి పాఠశాలలు తెరుచుకునే సరికి నూతనోత్సాహంతో విద్యార్థులు పాఠశాలలకు వస్తారు.ఇదంతా ప్రతి సంవత్సరం జరిగే తంతు.ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మరి ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిస్తే ,వీళ్ళు కూడా వేసవి సెలవలు తీసుకొని కుటుంబ సమేతంగా చుట్టాలు ఇళ్లకు,పుణ్యక్షేత్రాలకు,విహారయాత్రలకు వెళతారా అంటే చెప్పలేము అన్న సమాధానమే వస్తుంది.ఎదిరించలేరు,ఎవరికైనా పిర్యాదు చేయలేరు, ప్రశ్నించలేరు.ఎందుకంటే వీరికి వేసవి సెలవులు విద్యార్థుల లాగ వుండవు కాబట్టి.మహా ఉంటే 15 రోజులు మాత్రమే. అవి కూడా అందరికీ వుంటాయా అంటే అనుమానమే.అసలు సెలవు ప్రారంభం అవ్వకుముందే ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల కోసం వేట ప్రారంభిస్తాయి.వేట ప్రారంభించటం ఏమిటని అనుమానం కలగ వచ్చు. అదేనండి నూతన అడ్మిషన్స్ కోసం.వేసవి సెలవులు అనంతరం సహజంగా కొంతమంది విద్యార్థులు తాము చదివే పాఠశాలల్లో సరిగ్గా చదువు చెప్పటం లేదని భావిస్తే వేరే పాఠశాలలకు మారతారు.ఇది ఎప్పుడూ జరిగే విధానమే.చిన్న పిల్లల్ని పాఠశాలల్లో జెర్పించటానికి తల్లి తండ్రులు ఒకటికి పదిసార్లు ఆలోచించి పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఏరి కోరి నచ్చిన పాఠశాలల్లో జేరిపిస్తారు.ఇంతవరకు బాగానే ఉంది.కానీ ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి చూస్తే బాధ పడాలో,వారి పిరికి తనానికి కోపం తెచ్చుకోవాలో అర్థం కాదు. మండు టెండల్లో సైతం కొత్త అడ్మిషన్స్ కోసం వీరు పరిగెత్తాల్సిందే.వేసవి సెలవుల్లో వీరికి జీతాలు కూర్చో బెట్టి ఎందుకు ఇవ్వాలి అన్న ఆలోచన ఏమోకానీ,కొత్త అడ్మిషన్స్ తెచ్చిన వాటికి మాత్రమే జీతాలు ఇస్తాము.ఇది ప్రైవేటు విద్యాసంస్థలు తీరు.దాదాపు 95 శాతం ప్రైవేటు విద్యాసంస్థలు చేసే పని ఎప్పటి నుండో ఉన్న విమర్శలు.ప్రతి ఉపాధ్యాయుడికి ఒక టార్గెట్.దానిని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాల్సి దే.లేకపోతే జీతం వుండదు.అలాగే టార్గెట్లు పూర్తి చేసిన వారికి మాత్రమే వచ్చే విద్యా సంవత్సరంలో జీతాలు పెంచుతాము ఇది యాజమాన్యాల ఆదేశాలు.సహజంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల లో ఎక్కువ శాతం పేద,మధ్య తరగతికి చెందిన వారే వుంటారు.కుటుంబ అవసరాలకోసం ఎంతొచ్చినా చాలు అనుకునే సగటు మనుషులు వీరు.పోనీ వీరు ఏమన్నా తక్కువ చదువు కున్న వారా అంటే కాదు.చిన్న తరగతులకు వెళ్ళేవారు డిగ్రీలు చదినవారు ఉంటే,ఉన్నత తరగతులకు వెళ్ళే వారిలో ఎక్కువ శాతం బి.ఈడి చేసినవారు,పోస్టు గ్రాడ్యుయేట్లు వుంటారు.వీరు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఏమాత్రం తీసిపోరు.అదృష్టం కలిసిరాక తక్కువ జీతాలకు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్నారు.కానీ వీరు మాత్రం కష్టపడి ఫలితాలు చూపించాల్సిందే.లేకపోతే ఎప్పుడైనా బయటకు పోవాల్సిందే.ఇందులో ఎటువంటి అనుమానం లేదు.ప్రతిసంవత్సరం నూతన అడ్మిషన్స్ తీసుకు రావాల్సిందే.ప్రతి సంవత్సరం ఇదే తంతు. ఒక వేళ ఎవరైనా మానేస్తేనో,యాజమాన్యాల తొలగిస్తేనో జరిగితే తిరిగి రోడ్డున పడి,వేరే పాఠ శాల లను చేసుకోవాల్సిందే.అడ్మిషన్ల వత్తిడి తట్టుకోలేక వీరు పడే భాద వర్ణనాతీతం.మేము చెయ్యలేము అని చెప్పలేరు,విద్యా శాఖ అధికారుల కు పిర్యాదు చేయలేరు.చేస్తే ఉద్యోగాలు ఆ మరుక్షణమే పోతుంది.కిక్కుర మని పనిచేసుకు పోవటమే తప్ప ఏమి చేయలేని దుస్థితిలో వీరు వున్నారు.వీరిలో చైతన్యం వచ్చిన రోజు మాత్రం సమస్యలకు పరిష్కారం జరుగుతుంది.కానీ వీరిలో చైతన్యం వస్తుందా అంటే ,ఎడారిలో ఒయాసిస్ వంటిదే.

# యాదాద్రి దేవస్థానంలో జరుగుతున్న అవినీతిపై, అక్రమాలపై విచారణ చేయాలి





**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్**

యాదగిరిగుట్ట ఏప్రిల్21(నిజంచెపుతాం)ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట కొండ కింద ప్రధాన రహదారి మరియు రింగ్ రోడ్డు చుట్టూ ఏర్పాటు చేసేనటువంటి లైటింగ్ బోర్డుల విషయంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యం సోమవారం దేవస్థానం ఈవో భాస్కర్ రావు కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ. కేవలం కొండమీద ప్రధాన పూజారి కొడుకు కావడం చేత ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాటు చేసినటువంటి స్ట్రీట్ లైట్లకు .వ్యాపార ప్రకటన నిమిత్తం లైటింగ్ బోర్డులను ఏర్పాటుచేసారని,దేవస్థాన అధికారులు, రాజకీయ నాయకులు అండదండలతో వారం రోజుల లైటింగ్ బోర్డు ఏర్పాటుచేసాడు, ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేయాలన్న కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాత్రమే ఇక్కడ పనిచేయాలి.ఎమ్మెల్యే సిపర్సు లేనిదే ఇక్కడ కాంట్రాక్ట్ ఉద్యోగం కూడా రాదని ఎన్నో ఏళ్లుగా ఎన్ ఎం ర్ లుగా పని చేసినటువంటి వారిని మీరు పర్మినెంట్ చేయకపోగా ప్రభుత్వం పర్మినెంట్ ఆర్డర్ ఇచ్చినా కూడా దాన్ని అమలు చేయకపోగా కోర్ట్ లో సవాల్ చేస్తూ అన్యాయం చేస్తున్నారని, యాదగిరిగుట్ట దేవస్థానంలో డీఈఓ పోస్ట్ సృష్టించి ఆ పోస్ట్ ని అడ్డం పెట్టుకొని టెండర్లలో తమ నచ్చిన వారికి కేటాయిస్తూన్నారని. డిఇఓ కుటుంబం మొత్తానికి వాళ్ళ అన్నకి,తమ్ముడికి పర్మినెంట్ జాబు రావడంలో కీలకపాత్ర పోషించడని రాజకీయ నాయకులు అండదండ తోనే ఇలా వ్యవహరిస్తున్నాడా వేములవాడ నుంచి వచ్చినటువంటి ఏఈఓ కు డిఈఓ ప్రమోషన్ వచ్చిన ఇక్కడ అతనికి స్థానం కేటాయించకపోగా ఇప్పుడు ఉన్న భాస్కర్ శర్మా ను ఇక్కడనే కొనసాగిస్తున్నారు దీని వెనుక ఆంతర్యం ఏమిటో ఈఓ చెప్పాలని డిమాండ్ చేస్తూ అతనిపైన శాఖ పరమైన చర్యలు తీసుకొని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అచ్చయ్య,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సత్యనారాయణ,చంద్రమౌళి,కృష్ణ, నరేష్,శ్రీకాంత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 21: రమణయ్యపేట మార్కెట్ వద్ద గల కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఆ సంస్థ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దప్పిక తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రోడ్ల వెంబడి రాకపోకలు సాగించే బాటసారులకు దాహార్తిని తీరుస్తాయని అన్నారు. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని జూన్ నెల వరకు కొనసాగిస్తామని వెంకట దుర్గావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, మోహిని కుమారి, మాధవి ,పద్మమోహన్, త్రివేణి, పద్మావతి, రత్నం, దీపిక, సృజన



తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమం( పీ జీ ఆర్ ఎస్) "జిల్లా కలెక్టర్ షణ్ముహన్"





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 21:-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సి పి ఓ త్రినాద్, డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలిగింపు, మత్స్యకార భరోసా , డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 503 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు

# బురకాయి అమ్మవారి నూతన దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం)పిట్టలవానిపాలెం మండలం దేగలవారిపాలెం గ్రామంలో బురకాయ అంకమ్మ వారి నూతన దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటపతిరాజు, నరసరాజు, దేగల శ్రీనావాసరెడ్డి,ఏడుకొండలురెడ్డి,దేగల శ్రీనావాసరెడ్డి,సుబ్బారెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని ఇంటర్ విద్య విశ్రాంత ఉద్యోగుల వినతి...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 21: రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్య పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇంటర్మీడియట్ విద్య విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సంఘ జిల్లా అధ్యక్షులు కెపి. జగదీశ్వరరావు, కార్యదర్శి ఎ. శివకుమార్, ప్రాంతీయ ఉపాధ్యక్షుడు బిటివివి. పేర్రాజు జిల్లా రెవిన్యూ అధికారి కె.వెంకట్రావు కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018నుండి రావలసిన డిఆర్, 11వ పీఆర్సీ బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఈహెచ్ఎస్ పథకంలో విశ్రాంత ఉద్యోగులకు అన్ని వ్యాధులకు అన్ని హాస్పిటల్స్ లో వైద్యం అందించాలని, మెడికల్ రీయింబర్స్మెంట్ 2నుండి 5లక్షలకు పెంచాలని అన్నారు. క్వాంటం పెన్షన్ 10 శాతానికి,12నుండి 15శాతానికి పెంచాలని అన్నారు. 12వ పీఆర్సీ కమిషన్ నియమించి, ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ 3డిఆర్లు ప్రకటించాలని కోరారు.కార్యక్రమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.



# మహిళను కాపాడిన ట్రాఫిక్ ఎఎస్సై...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 21:- "అనారోగ్యం కారణంగా ఆత్మహత్య చేసుకోబోయిన మహిళను గమనించిన ట్రాఫిక్ -1 పి.యస్.మహిళా ఏఎస్ఐ 1209 భావిరిశెట్టి. కుమారి బేబీ తక్షణం స్పందించి కాపాడారు.సోమవారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల ప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మహిళా ట్రాఫిక్ ఏఎస్సై బి. కుమారి బేబీకి రాబడిన సమాచారం మేరకు,జగన్నాధపురం బ్రిడ్జి మీద నుంచి కాలువలోకి దూకి చనిపోవాలని ప్రయత్నిస్తున్న సుమారు (60 ) సం. లు వయసు గల మహిళను జగన్నాధపురం బ్రిడ్జిపై నుంచి దూక కుండా,పీసీ. 3589 సిహెచ్.రఘు,పీసీ. 3869 ఎస్. ఫణికృష్ణ, సహాయంతో ఏఎస్ఐ బి. కుమారి బేబీ ఆ మహిళను రక్షించి విచారించగా,ఆ మహిళ అనారోగ్యం కారణంగా కాలువలోకి దూకి చనిపోవాలనుకునట్లు తెలిపింది.సదరు మహిళ దూళ్ల సుందరం, రామేశ్వరం గ్రామం అని చెప్పినది. ఆ మహిళకు ఎఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించుటకు గాను, కాకినాడ 1 టౌన్ శాంతిభద్రతల పోలీసువారికి అప్పగించడం అయినది.సదరు విషయం గమనించిన చుట్టూ ప్రక్కల ప్రజలు మరియు వాహన దారులు ట్రాఫిక్ పోలీసులను అభినందించడం జరిగినది.



## పాలిక అప్పారావు ఆధ్యాత్మిక సేవలను, టిడిపి వాలంటరీ సేవలను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 21:- జగ్గంపేట శెట్టిబలిజిపేటకు చెందిన ఆధ్యాత్మిక సేవకుడు పాలిక అప్పారావు ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రెండు రోజులపాటు ఆ ఏర్పాట్లకు వాలంటరీగా సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండా పండుగలకు, వ్రతాలకు, వివాహాది శుభకార్యాలకు ఉచితంగా పత్రులు, పాలకొమ్మలు, కార్తీక మాసంలో అరటి బొందలు అందిస్తూ మంచి సేవా తత్పరుడిగా పేరుగాంచిన పాలిక అప్పారావును జగ్గంపేట శాసనసభ్యు లు జ్యోతుల నెహ్రూ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా సభ్యత్వం తీసుకుని సభ్యత్వం కార్డు కూడా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ కష్టపడి పని చేసుకునే పాలిక అప్పారావు శ్రమ అనుకోకుండా దేవాలయాలకు, భక్తులకు, పేదవారి పెళ్లిళ్లకు అన్ని రకాలుగా



సహాయ సహకారాలు అందిస్తుంటారని ఆయన తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా పార్టీకి కూడా సేవలందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయనను ఎమ్మెల్యే నెహ్రూ అభినందించడం జరిగిందని అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని 982 మార్కులు సాధించింది...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 21 :-కాకినాడ పీ.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని డీ.సాయిలక్ష్మి ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో 982 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొట్టమొదటి స్థానం సంపాదించింది. ఈ నెల 15న అమరావతిలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన షైనింగ్ స్టార్స్ ఏపీ కార్యక్రమంలో ఆమెకు మంత్రి లోకేష్ చేతులు మీదుగా మెడల్, ల్యాప్ టాప్ అందుకుంది. ఈ నేపథ్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరుగుతున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను డీ.సాయిలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.తిరుపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల వద్దకు బాపట్ల జిల్లా ఎస్పీ...

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, నిర్వహించారు.. జిల్లా ఎస్పీ స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి వారి ఫిర్యాదులను స్వీకరించారు.. చట్టపరంగా బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు... ఈ కార్యక్రమంలో బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ కూడా ప్రజల వద్ద నుండి వినుతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు



## డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు అక్రమంగా వాడుతున్న వారిపై కేసు నమోదు చేసిన సివిల్ సప్లై అధికారులు

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: గోవిందరావుపేట్ మండలం లో ఉన్న లో ఉన్న వివిధ హొటల్లు మరియు గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపుల పైన మరియు చికెన్ సెంటర్స్ , టీ స్టాల్స్ మరియు కిరాణా షాప్ షాపులలో అక్రమంగా నిలువ చేసి మరియు వాడుతున్న వారిపై సివిల్ సప్లై జిల్లా అధికారి ఫైసల్ హుస్సేన్ మరియు డిప్యూటీ తాసిల్దార్ పౌర సరఫరా ములుగు మరియు ఏటూరు నాగారం సంయుక్తంగా తనిఖీ చేసి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ ఆర్డర్ఆర్డర్ 2000 ప్రకారం అట్టి షాప్ యజమానులపై కేసు నమోదు చేసినారు. తదుపరి డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న హొటల్,చికెన్ సెంటర్ యజమానులకి డొమెస్టిక్ సిలండర్ వాడవద్దని కమర్షియల్



సిలిండర్ మాత్రమే వాడాలని సూచించారు.

## భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలనుపరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండింతల అప్పీలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు.2014 సంవత్సరంలో సాదా బైన మా కోసం కానీ



2020 సంవత్సరంలో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని, 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్,సంబంధితఅధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్రెవిన్యూసి. హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు,



ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి ప్రకాష్ క్షేమంగా ఇంటికి రావాలని కోరుకుంటున్నాం





**- ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు సయ్యద్ వహీద్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా వెంకటాపురం మండలం కు చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చీడెం సాయి ప్రకాష్ వారం రోజుల క్రితం హనంకొండవెళ్లితప్పిపోయినాడు. ప్రకాష్ కోసం పోలీస్ శాఖ గాలింపుచర్యలుచేస్తున్నప్పటికి ఇంకా ఆచూకీ తెలియలేదు. ఎంతో సేవా కార్యక్రమం లు చేస్తూ అందరి వాడుగా పేరు పొందినాడు. అతను క్షేమం గా ఇంటికి రావాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్జీవోస్' అధ్యక్షులు, మిత్రులు, గ్రామస్థులు ప్రార్థనలు చేస్తున్నారు అని, ఈ విషయం పైన సోమవారం రోజున ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ కి పిర్యాదు చేసినట్టు తెలియచేసారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు..



తొర్రూరు ఏప్రిల్ 21 (నిజం చెప్పుతాం) ప్రజా ప్రభుత్వ సంక్షేమ ప్రభుత్వనికి ఆకర్శితులై మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దేశగాని భిక్షపతి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, కె.కొండల్ రెడ్డి,ఎండి యూసుఫ్,దీకొండ విష్ణు వర్ధన్ లు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ లో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బి నాయకులు, కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కనుకుంట్ల కుమార్, మాజీ ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, మాజీ వార్డు సభ్యులు బందు వెంకన్న, నాయకులు మాలోత్ యాకూబ్, దీకొండ సుధాకర్, జాటోత్ రాంలాల్, వడ్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తే ఉపేక్షించేదెలేదు

**- ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్**

ఏటూరు నాగారం(ములుగు) ఏప్రిల్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల%శీ%లోని రోహిర్ క్రాస్ వద్ద ఆదివారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనంలో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి 27 పశువులను వాటి కళ్ళు చేతులు విరిసి మూగ జీవాలకు ఎలాంటి మేత. తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా హింసించి కబేళాలకు తరలిస్తుండగామార్గమధ్యంలో పట్టుకున్నారు.పశువులను వెటర్నరీ వైద్యుల తొ వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పశువుల సంరక్షణ కోసం భూపాలపల్లి రాంపూర్ గోశాల తరలించారు. ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ,ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి రొహిరు చేక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న. డీసీఎం వాహనం ఆపి తనిఖీ చేయగా అక్రమంగా అనుమతులు లేకుండా మూగ జీవాలు పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 27 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి వాహనాలలో



హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు .ఈ సందర్భంగా సి, ఎస్సై మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. అన్నారు.నిత్యం తనిఖీలు చేసి కట్టడి చేసిన గో అక్రమ రవాణా యాదేచ్ఛగా కొనసాగించడం చట్టరీత్యా నేరం ఈ అక్రమ రవాణాలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# క్రీడలతోనే మానసిక వికాసానికి దోహదం...

**-తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి**



తొర్రూరు ఏప్రిల్ 21 (నిజం చెప్పుతాం)క్రీడలు మనో వికాసానికి దోహదం చేసి శారీరక దృఢత్వానికి తోడ్పడుతాయని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కీ.శే అనుమాండ్ల మాధవ రెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడైన అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయని, శారీరక మనో వికాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులందరూ కూడా క్రీడల పైన దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రీడలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు ప్రారంభించినట్లు తెలిపారు.ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గౌడిశాల నగేష్ అధ్యక్షతన ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. తిరుపతి రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిని రఘునాథపల్లి, ద్వితీయ మేడారం తృతీయ కొత్తగూడ,చతుర్ద బహుమతిని తాడ్వాయి క్రీడాకారులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సూరం ఉపేందర్ రెడ్డి, కొండం జనార్దన్, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ,వాలీబాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్కాల ఆది రెడ్డి, నరెడ్ల శ్రీధర్,ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు దేవులపల్లి శంకర్, కారంపూడి సురేష్,రామచేంద్రం, నవీన్, సతీష్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి గా మేరుగు. మల్లేశం గౌడ్



తొర్రూరు ఏప్రిల్ 21(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కార్యదర్శిగా తొర్రూర్ మండలం గుర్తూరు గ్రామానికి చెందిన మేరుగు మల్లేశం గౌడ్ ను నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామాక పత్రం మల్లేశం గౌడ్ ఇచ్చినట్లు తెలిపారు. మల్లేశం గౌడ్ గత కొన్నేళ్లుగా గౌడ కులానికి చేస్తున్న సేవలను గుర్తించి కార్యదర్శిగా నియమించినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ నియామకం ప్రకారం రెండు సంవత్సరాలు పదవిలో ఉండనున్నట్లు రమేష్ గౌడ్ వివరించారు. తనను కార్యదర్శి గా నియమించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కు, తన ఎన్నికకు సహకరించిన మోకు దెబ్బ గౌరవ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ కు,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్ కు మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి పార్టీ జెండా కోసం స్థలం కేటాయించండి



**- దండు కుమారు ఏదుల బీజేపీ గ్రామ అధ్యక్షుడు**

ఏదుల మండలం రిపోర్టర్ 21 (నిజం చెప్తాం) ఏదులలో మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పార్టీ జెండా ఎగురవేయడానికి గ్రామ పరిధిలోని ఎక్కడైనా శాశ్వతంగా ఉండే విధంగా స్థలం కేటాయించగలరనీ ఏదుల మండల ఎమ్మార్వో కి వినతి పత్రం అందించడం జరిగింది.శివశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

# బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాల

**- మరిపెడ గిరిజన గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి.**

**- గిరిజన సంక్షేమ శాఖలో ఉద్యోగాల డిప్యూటేషన్లను రద్దు చేయాలి.**

**- ఐటీడీఏ పీవో ను కోరిన బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులుమహబూబాబాద్. తేజావత్ వాసు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి, ఏప్రిల్ 21,( నిజం న్యూస్).ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ను సోమవారం కలిసి మహబూబాబాద్ లో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులపై జరుగుతున్న దాడులపై, అవినీతి అక్రమాలపై పి ఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతు, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను సస్పెండ్ చేయాలని అదేవిధంగా గత మూడు రోజుల క్రితం మరిపెడ మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కార్తీక్ హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నందున ఆ పురుగుల అన్నం తినక బయట నుండి తెచ్చుకున్న అన్నాన్ని తినడంతో పాఠశాల ప్రిన్సిపల్ ఆ విద్యార్థి పై దాడి చేశారు. ఆ భయంతో ఆ విద్యార్థి పురుగుల మందు తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతు, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. గతంలో కూడా మహబూబాబాద్ బాలికల వసతి గృహంలో గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం పిఓ భద్రాచలం దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా పి ఓ కి మరొక్కసారి గుర్తు చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు.



ఇకనైనా పి ఓ స్పందించి సదరు వార్డెన్ అనిత పై మరిపెడ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లను సస్పెండ్ చేయాలని కోరారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ విషయంలో పిఓ స్పందించి వెంటనే విచారణ చేపట్టి బాధ్యులైన సదరు ఉద్యోగస్తులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టాలను రద్దు చేయాలి...

**- ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలిలో పాల్గొన్న ఎంపీ, పోరిక బలరాం నాయక్.**

**- కేంద్రప్రభుత్వం యొక్క నిరంకుశ తత్వానికి ప్రతిక ఈ వక్ఫ్ చట్టాలను తేవడమే.**

**- వక్ఫ్ చట్టాలకు,కేంద్ర ప్రభుత్వ నిరంకుశతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న రాహుల్ గాంధీ గారితో పాటు మనం పోరాడుదాం,బిజేపిని గద్దె దించుదాం,హక్కులను కాపాడుకుందాం.**

**- కులాల పేరుతో, మతాల పేరుతో,ప్రాంతాల పేరుతో విభజించి పాలించడమే బిజెపి పార్టీ సిద్ధాంతం.**

**మహబూబాబాద్ జిల్లా**

ప్రతినిధి, ఏప్రిల్ 21,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా నూతనంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని నిరసిస్తూ అఖిలపక్ష రాజకీయ పార్టీలు ముస్లిం మైనార్టీలు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, పోరిక బలరాం నాయక్ , ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ , మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి, మహబూబాబాద్ పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.ఈ దేశాన్ని విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉంది అని,అనాది కాలం నుండి దేశ ప్రజలందరు కలసి,మెలసి జీవిస్తున్న ఈ దేశంలో ప్రాంతాల పేరుతో,మతాల పేరుతో విభజించి పాలించడం వారి నిరంకుశత్వనికి ప్రతిక అని,భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ద్వారా లభించిన ఓటు హక్కు ద్వారా అధికారంలోనకి వచ్చి రాజ్యంగం నే ఖుని చేస్తున్నారని,దేశ ప్రజలందరు మతాల పేరిట,సోదర భావం తో ఉండాలని,దేశ ప్రజలందరు ఒకటే అని చాటి చెప్పేందుకు రాహుల్ గాంధీ గారు దేశ్ బచావ్,మోదీ హటవ్ పేరుతో దేశ వ్యాప్తంగా



పాదయాత్ర చేసారు అని,బిజేపి ప్రభుత్వ నిరంకుశత్వానికి వెతిరేకంగా పోరాటం చేస్తున్నారు అని,దేశ ప్రజల ఐక్యత కోసం అఖిల పక్ష పార్టీల అధ్వర్యంలో వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటం చెద్దామని పిలుపునిచ్చారు. సమస్త ముస్లిం ప్రజలందరూ ఐక్యమత్యంతో ఈ పోరాటంలో ముందుకు నడవండి మీ వెంట నేనుంటానని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల సంఘాలు, వివిధ పార్టీ నాయకులు, అఖిలపక్షం నాయకులు, జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది ముస్లింలు పాల్గొన్నారు.

# మానుకోట పట్టణంలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల భారీ ర్యాలీ

**- ఈ ర్యాలీ లో ప్రథమ భాగా న నిలబడి ర్యాలీని నడిపిన మహబూబాబాద్ జిల్లా ఎంపీ, బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే, మురళి నాయకులు.**

**- జిల్లా లోని అన్ని పార్టీలకు సంబంధించిన జిల్లా నాయకులు తమ మద్దతును ర్యాలీ ద్వారా తెలిపారు.**

**- జిల్లా వ్యాప్తంగా ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు.**

**- ఈ ర్యాలీ కొత్త బజారు ఎమ్మార్వో ఆఫీస్ నుండి పాత బజారు బసిస్టాండ్ వరకు కొనసాగింది.**

**- ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టి న వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ముస్లింలు డిమాండ్ చేశారు.**

**- హిందూ, ముస్లిం బాయ్ బాయ్ అంటూ. నినాదాలతో, మత పెద్దల ఉపన్యాసాలతో**



**ర్యాలీ శాంతియుతంగా ముగిసింది.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, (నిజం న్యూస్)ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ముస్లిం వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పట్టణ ముస్లింల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. మహబూబాబాద్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినవక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు స్థానిక తాసిల్దార్ ఆఫీస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా పాల్గొనడం జరిగింది. ర్యాలీలో ప్రథమ భాగం మానుకోట ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్, మానుకోట ఎమ్మెల్యే లు రామచంద్రనాయక్, మురళి నాయక్ నిలబడి ర్యాలీని శాంతియుతంగా నడిపించారు. వివిధ పార్టీలకు చెందిన జిల్లా నాయకులు కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ముస్లింలు ఏకైక డిమాండ్ తో ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ శాంతియుతంగా ఉత్సాహంగా జరిగింది. ఈ ర్యాలీని సక్సెస్ చేయుటకు గత పది రోజుల నుండి వక్ఫ్ పరిరక్షణ జాయింట్ ఆక్షన్ కమిటీ పేరుతో మహబూబాబాద్ పట్టణంలోఒక కమిటీ ఏర్పాటు చేసుకుని ముస్లింలు రాత్రి పగలు కష్టపడి సోమవారం ర్యాలీని సక్సెస్ చేశారు. ఈ ర్యాలీలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,, అజయ్ సారధి, మండల వెంకన్న, సూర్ణపు సోమయ్య, షాదుల శ్రీనివాస్, ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్, మాజీ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యేలుమురళి నాయక్,రామచంద్రనాయక్,ఎంపీ బలరాం నాయక్ లతోపాటు ముస్లింలు పట్టణ యూత్ నాయకుడు మహమ్మద్ అలీమ్, ఎండి ఇక్బాల్ , ఖలీల్, జమీల్, ముఫ్తీ అలంగీర్, అబ్దుల్ హమీద్ సాబ్, ఆసీఫ్, ఫజల్, చాంద్ , ,జహీర్, డోర్నకల్ నుండి ఎండి అస్గర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో వేల ఎకరాలు కొల్లగొట్టారు

**- కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతి దేశానికి రోల్ మోడల్**

**- భూభారతితో భూములకు భరోసా**

**- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)అడ్డాకుల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..భూ భారతి చట్టం ద్వారా భూ వివాదాలకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని, రైతుల భూములకు పూర్తి భరోసా లభిస్తుందని, రైతుల భూ సమస్యలు శాశ్వతంగా తీరుతాయని, ఇకపై గ్రామాల్లో భూ పంచాయితీలు, వివాదాలు ఉండవని అన్నారు.భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చట్టం, పోర్టల్ తెచ్చామని, భూ భారతిపై ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.రైతులను మోసం చేయడానికే గత బీఆర్ఎస్ సర్కార్ ధరణి పోర్టల్ తెచ్చిందని, పేదలకు ఇచ్చిన భూములను సైతం ధరణి పేరుతో కొల్లగొట్టిందని ఆరోపించారు. ధరణి పేరుతో రైతులను,



సామాన్యులను కోర్టుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేదాకా తిప్పిందని, 20 లక్షల ఎకరాలను ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు.సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు, ఎకరాలు తప్పు పడినా గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని, ప్రస్తుతం చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.ఒక్క రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని



సూచించారు.మే 1 నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు.భూభారతి కింద భూముల వివరాలను డిజిటలైజేషన్ చేస్తామని, దీంతో భవిష్యత్‌లో రైతులకు భూ సమస్యలు, వివాదాలు రావన్నారు. భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని చెప్పారు, ఈ చట్టం ద్వారా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయన్నారు, ఈ పోర్టల్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



### - పిడుగుపాటుకు గొర్రెలు మృతి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం తాకిడి పడ్డ పిడుగుపాటుకు గోపాల్పేట మండలం చాకల్ పల్లి, లక్ష్మీదేవిపల్లి గ్రామాలకు చెందిన, విశ్వనాథం, బోయ రాములు కు చెందిన 25 గొర్రెలు మృతి చెందాయి. ఈ క్రమంలో సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. భాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో బాధిత కుటుంబ సభ్యురాలు అయిన సరోజ సైతం గాయపడిందని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమెకు వైద్య చికిత్స అందించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమెను వెంటనే వనపర్తి జిల్లా ఆస్పత్రిలో చేర్పించి తగు వైద్యం అందించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. గొర్రెలు మృతి చెందడం చాలా బాధాకరమని ఇందుకు సంబంధించి ప్రభుత్వం తరఫున సహకార సహకారాలు అందేలా చూస్తామని, ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పశుసంవర్ధక శాఖ అధికారులను తాసిల్దార్ ని ఆయన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందేలా చూడాలని ఆదేశించారు. అనంతరం బాధితులకు తక్షణ సహాయంగా ఆయన 20000 రూపాయలను అందించారు. కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలారెడ్డి, కోటిరెడ్డి, భరత్ రెడ్డి సురేందర్ గౌడ్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దాత్రి దినోత్సవ సదస్సు...






### - అంశం మన శక్తి మన గ్రహం..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)హైదరాబాద్ మల్లారెడ్డి డ్రీమ్ యూనివర్సిటీ మరియు జాగృతి సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ ధాత్రి దినోత్సవ సదస్సు అంశము "మన శక్తి, మన గ్రహము" ఈ సదస్సులో ముఖ్య అతిథి పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి యొక్క సందేశంలో, వాతావరణంలో వచ్చినటువంటి మార్పులు వాటి దృశ్య ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ సంస్థలు చేస్తున్నటువంటి కృషి గురించి, పొంచి ఉన్న ప్రమాద నివారణ కోసం జరుగుతున్న సదస్సులు సమావేశాల గురించి వివరిస్తూ వాటికోసం ప్రయత్నిస్తున్నటువంటి శాస్త్రవేత్తలను వారి యొక్క అభిప్రాయాలు వారి యొక్క సందేశాల గురించి 1970 ఏప్రిల్ 21న తీసుకున్న నిర్ణయం ప్రతి ఏటా 22 ఏప్రిల్ ధాత్రి దినోత్సవం జరపాలని అంతర్జాతీయంగా తీర్మానించుకోవడం జరిగింది దాని ప్రకారం ప్రతి యేటా 22 ఏప్రిల్ ప్రపంచవ్యాప్తంగా ధాత్రి దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది ప్రపంచవ్యాప్తంగా పర్యావరణంలో వచ్చేటువంటి మార్పులు కాలుష్య కారకాలు అడవులు అంతరించిపోవడం మంచి పర్వతాలు కరిగిపోవడం సముద్రమట్టాలు పెరిగిపోవడం వాతావరణం లో వచ్చిన మార్పుల వల్ల జీవకోటికి జరుగుతున్నటువంటి నష్టాన్ని వివరిస్తూ భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలా అనే విషయాలపై ఆందోళన చెందుతున్న ప్రపంచవ్యాప్త పర్యావరణ ప్రేమికులు శాస్త్రవేత్తలు స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్నట్టు వారి గురించి వివరిస్తూ మన వంతు ఎలాంటి కృషి చేద్దాం అనే విషయాలపై విద్యార్థులకు వివరించడం జరిగింది భవిష్యత్తులో వాతావరణం లో వచ్చేటువంటి మార్పులపై మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో మరికొన్ని కార్యక్రమాలు చేయబడుదాము అందుకు మీరు పూర్తి సహాయ సహకారాలు అందించగలరని విద్యార్థులను కోరడం జరిగింది అనంతరం తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య క్యాట్కో గౌరవాధ్యక్షులు వేముల గౌరీ శంకర్ రావు గారు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం వినియోగదారుల హక్కులలో స్వచ్ఛమైన వాతావరణంలో జీవించే హక్కు కూడా ఉంది అని వివరించారు వినియోగదారుల సమస్యలు పరిష్కారం మార్గాల గురించి వివరించడం జరిగింది ప్రపంచ వినియోగదారుల ఉద్యమకారుడు రాల్స్ నాడార్ గురించి వివరించడం జరిగింది, అనంతరం తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య ప్రపంచ ధాత్రి దినోత్సవం నినాదం "మన శక్తి, మన గ్రహం" మన గ్రహాన్ని కాపాడుకోవడం కోసం మనం ఎలాంటి శక్తిని ఇద్దాం అని విద్యార్థులను కోరారు మన విద్యార్థులు ఇప్పటికే కొత్త కొత్త ఇన్నోవేషన్స్ సోలార్ వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలు మరెన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు తీసుకోవస్తున్నారు మన భారత ప్రభుత్వం కూడా 2030 కాలుష్య రహిత శక్తిని వినియోగించి విద్యుత్తును ఉత్పత్తి చేయడం కోసం సోలార్ పవర్, విండో పవర్, హైడ్రాల్ పవర్ వినియోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది వాహనాలను కూడా డిజిల్ పెట్రోల్ లేకుండా విద్యుత్ వాహనాలు, సోలార్ వాహనాలు, రాత్రి పరిరక్షణ కోసం పుట్టినరోజు పండగల సందర్భంగా మరి ఇతర యానివర్సరీల సందర్భంగా చెట్లను నాటి భవిష్యత్తులో వాటిని చూసి ఆనందించవచ్చు అని తెలపడం జరిగింది ఈ సదస్సు జరపడంలో కృషి చేసినటువంటి వినియోగదారుల ఉద్యమకారిణి పర్యావరణ వేత్త శ్రీమతి శివ పార్వతి జీడిట ప్రాంతంలో గత 40 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు అందులో భాగంగానే మల్లారెడ్డి ని అనుమతి కోరిన వెంబడే ధాత్రి దినోత్సవ సదస్సు జరుపుకోవడం కోసం అనుమతించడం జరిగింది.

# నేడు ఏదుల మండలానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రాక



### - భూభారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమం
### - రైతులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు
### - ఎమ్మెల్యే,ఆర్డీవో,పాల్గొంటారు
### - ఏదుల మండలం ఎమ్మార్వో మల్లికార్జున్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)రైతులకు విజ్ఞప్తి నేడు మధ్యాహ్నం 1.00 గంటలకుఏదుల రైతు వేదికలోభూ భారతి అవగాహన కార్యక్రమం ఉంటుంది. కావున ఇట్టి కార్యక్రమానికి ఏదుల మండలంలోని అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఏదుల మండలం ఎమ్మార్వో మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - రామాలయ చైర్మన్ ఎనగందుల సంజీవ




తుంగతుర్తి ఏప్రిల్21 నిజం చెపుతాంతుంగతుర్తి పట్టణ కేంద్రంలో దేవాలయం కమిటీ చైర్మన్ ఎనగందుల సంజీవ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంవల్ల పట్టణ ప్రజలు, ఇరుగుపొరుగు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎండాకాలం రోజున సమయానికి నీరు త్రాగి ఆరోగ్యంగా ఉండాలని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశానన్నారు. ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

### - ప్రిన్సిపల్ ,జె. ప్రసన్నకుమారి



గరిడేపల్లి ఏప్రిల్ 21 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ లో 2025 - 26 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష ఈనెల 27వ తారీకు నిర్వహిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగ తిలో ప్రవేశాలకు సంబంధించి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. 7వ తరగతి నుంచి పదో తరగతిలో ప్రవేశాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వ రకు పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. స్థా నిక మోడల్ స్కూల్లోనే ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సోమవారం నుంచి వెబ్సైట్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని ప్రసన్న కుమారి తెలిపారు. పరీక్షా కేంద్రానికి అర్ధగంట ముందు చేరుకోవాలని పేర్కొన్నారు

# గ్రామీణ ప్రాంతాలు కల్తీ ఆహారంపై వినియోగదారులకు చైతన్యం చాలా అవసరం...

### - సిసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చదలవాడ హరిబాబు
### - కల్తీ ఆహారాలపై అవగాహన పెంచుకోవాలి
### - సిసిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి
### - కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ వెంకన్న బాబు, ప్రవీణ, సువర్ణ






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులను చైతన్యం చేయవలసిన బాధ్యత అందరి మీద ఉన్నదన్ని కన్స్యూమర్ కాన్ఫెడేషన్ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరి బాబు అన్నారు. సోమవారం షాద్ నగర్ లో అగ్మార్క్ డిపార్ట్మెంట్ మరియు సిసిఐ తెలంగాణ స్టేట్ కార్యవర్గం సంయుక్తంగా కల్తీలపై నిర్వహించారు. కల్తీలను ఏ విధంగా కనుగొనాలి అనే దానిపై జరిగిన అవగాహన సదస్సుకు కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ...కలియుగం అనే కన్నా కల్తీ యుగం అనాలి ఎందుకంటే పిల్లలు తాగే పాలు దగ్గర్నుంచి, టీ పొడి ,కారంపొడి ,పసుపు పొడి వెల్లుల్లిఅల్లం తోచేసిన పేస్టు మరియు ఫ్రిజ్లలో కుళ్ళిన మటను చికెన్ల తోటి రుచికరముగా బిర్యానీలు చేసి వండి వడ్డిస్తున్న హొటల్స్,బరండ్ రెస్టారెంట్ వారు బాగా కాగిన నూనెలో బజ్జీలు పునుగులు చేస్తున్నారు. అలాంటి ఆహారం అందిస్తున్న వ్యాపారస్తులు వల్ల అనారోగ్యంతో ఆసుపత్రుల్లో పాలవుతున్న వినియోగదారులును రక్షించవలసిన బాధ్యత ప్రతి వినియోగదారుల సంఘాల నాయకుల పై ఉన్నదని హరిబాబు అన్నారు. ఈ సభకు సిసిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి అధ్యక్షత వహించారు. హరిబాబు ప్రసంగాన్ని కొనసాగిస్తూ అసత్య ప్రకటనలలో కనిపిస్తున్న సిని స్టార్స్ బ్రాండ్ అంబాసిడర్ను కూడా 2019 వినియోగదారుల చట్ట ప్రకారము ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా కమిషన్ వారువిధించవచ్చని చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు. సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు భీమ్ రెడ్డి మాట్లాడుతూ...ఈ ఏడాది జూన్ ఆఖరి నుండి హై స్కూల్స్ కళాశాలలో వినియోగదారుల విద్యార్థుల క్లబ్ ను ఏర్పాటుచేసి ప్రతినెల రెండు రోజులు వారికి బిఐఎస్ యాప్ మీద మరియు అగ్మార్క్ ప్రొడక్ట్స్ మీద మనం నిత్యం తినే ఆహార వస్తువులలో పసుపు కారం పాలు ఛాయాపతి వీటి మీద అగ్మార్క్ అధికారులతో శిక్షణా తరగతులు నిర్వహించే ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ అందజేయడం కార్యక్రమము ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా బంగారంలో కేడియం బదులు ఇరీడియం అనే కెమికల్ పౌడర్ కలపటం వలన వాటితో తయారుచేసిన ఆభరణాలు ధరించిన మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుందని భీమిరెడ్డి అన్నారు. డాక్టరు వెంక్కన్న బాబు మాట్లాడుతూ..మనం ఉపయోగిస్తున్న నీల క్యాన్ లోని వాటర్ మరియు బ్రాండెడ్ వాటర్ బాటిల్స్ లో మినరల్స్ లేవని వ్యక్తి బజార్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్స్ అన్నీ కూడా మనము యనలసిస్, వాటర్ కెమికల్ ఎనాలిసిస్ కు పంపిస్తే ల్యాబ్ వారు అన్ సేఫ్ అని రిపోర్ట్ ఇస్తున్నారు కనుక అలాంటి వాటర్ గనుక తగిన వారు ఆర్థ్రైడ్స్అనే కీళ్ల నొప్పులకు మరియు ఊబకాయం వస్తుందని మున్సిపల్ అధికారులు సప్లై చేయుచున్న వాటర్ ను కాచి వడబోసుకొని త్రాగటం మంచిదని వెంకన్న బాబు అన్నారు సీసీఐ జనరల్ సెక్రటరీ సుప్రభ ప్రసంగిస్తూ సాయంత్రం పూట మనం తినే పానీపూరీలు లో వాడుతున్న వాటర్ మంచిది కాదని ఆ వాటర్ లో ఈకోలియా బ్యాక్టీరియా ఉంటుందని వాటిని తిన్నా వారు మరణించడం జరుగుతుందన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల పానీపూరీలు బ్యాన్ చేయడం జరిగినది అన్నారు. కార్యక్రమంలో సీసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ప్రవీణ ప్రసంగిస్తూ సిటీ నుండి గల్లీ వరకు కర్రీ పాయింట్ వారు వాడే టేస్టెడ్ సాల్ట్ ను అధిక మొత్తంలో వాడుతున్నందున ఆ వంటలు తిన్నా వినియోగదారులుకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నదని నిపుణులు చెప్తున్నారు అన్నారు. ఆగమార్క్ డిపార్ట్మెంట్ చీఫ్ కమిస్టు సుభాషిని మరియు జూనియర్ కెమిస్ట్ కుసుము కుమారి నెయ్యి, పాలు ,తేనె పదార్థాల్లో కల్తి ఎలా కనుగొనవచ్చు చూపించారు అలానే రంగు కలిపిన భటానీలు మిరియాలలో బొప్పాయి గింజలు కలిపినవి పసుపు, కారం పొడిలలో వ్యాపారస్తులు ఎలా కల్తీ చేస్తున్నారు. చిన్నచిన్న ప్రయోగాల ద్వారా చూపించడం జరిగినది. అనంతరం గ్రంథాలయ వైస్ చైర్మన్ లు నక్క బాలరాజ్, వీరేష్ అయూబ్ ఖాన్,సువర్ణ ,మాధురి గోపాల నారాయణ ,సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జున్ నాయక్ వివిధ అంశముల మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సింలు, అర్జున్ రెడ్డి, బాలరాజ్, వెంకట రమణ, ప్రభు, ఆంజనేయులు గౌడ్, శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం...






### - వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజిని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని బాల్య వివాహాలు జరిపిస్తే చట్టపరంగా కఠిన శిక్షలు అమలు అవుతాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు సోమవారం గోపాల్పెట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా పోక్సో యాక్ట్ బాల్యవివాహాల చట్టం మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం శ్రీదేవి పాఠశాల ఇంచార్జ్ జ్యోతి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

# కీతవారిగూడెంని మండలం కావాలని ఆర్డీవో వినతిపత్రం అందజేసిన ప్రజా కళాకారుడు బాదనసయ్య

గరిడేపల్లి ఏప్రిల్21(నిజం చెపుతాం) సోమవారం రోజు హుజూర్నగర్ ఆర్డీవోకి వినతిపత్రం ఇస్తూ ప్రజా కళాకారుడు బాదనసయ్య మాట్లాడుతూ కితవారిగూడెం గ్రామాన్ని మండలంలో ప్రకటించాలని ప్రజల సౌకర్యం కోసం 14 గ్రామపంచాయతీలు ఉండి 15 నుండి 20 కిలోమీటర్లు దూరంలో పంచాయతీలు ఉన్నాయి. మండల పరిధిలో ప్రభుత్వ ఆఫీసులు ఉన్నవి 15నుండి20 కిలోమీటర్లు పోయి రావడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజల సౌకర్యం కోసం ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కీతవారిగూడెం గ్రామం 14,15 గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉన్నందున ఇంతకుముందు హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో నేరేడుచర్ల నుంచి పాలకీడు మండలం మేళ్లచెరువు నుంచి చింతలపాలెం మండలు ఏర్పాటు చేసినారు ఇప్పుడు ప్రజల సౌకర్యం కొరకు కీతవారిగూడెం మండలం చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కీతవారిగూడెం, తాళ్ళమల్కాపురం, కట్టవారిగూడెం, రాయినిగూడెం, కాసవారిగూడెం, కాల్వపల్లి, సర్వారం, తెగలగడ్డ తండ, కొత్తగూడెం, లచ్చతండ, రంగాపురం, వెలిదండ, కోనాయిగూడెం, మంగాపురం ఆయా గ్రామాలకు సౌకర్యం ఏర్పమతున్నందున మండలాని ఏర్పాటు చేసియుటకు ప్రార్ధన. మండల కేంద్రంలో దూరంగా ఉండటం మూలాన ప్రజలకి అసౌకర్యంగా ఉన్నందున ప్రజల అందుబాటులో ఉండాలని కీతవారి గూడెం మండలం చేయాలని ఇంతకుముందు అధికారంలో ఉన్నవారు మేము చేపిస్తాము అన్ని మాట చేపినారు. ఇప్పుడు అధికారంలో ఉన్నవారు నన్ను గెలిపిస్తే మండలం ఇస్తానని చెపుతున్నారు. ఇంతవరకు మండలం ప్రకటించకపోవడం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. ఈ గ్రామాల ప్రజల ఆవేదన కీతవారిగూడెం మండలం ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్ష చేయటానికి బాదనసయ్య పోరాడుతానని కార్యక్రమంలో ప్రజా వినియోగదారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లింగన్న తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ ను అవమానించింది కాంగ్రెస్, అభిమానిస్తున్నది బిజెపి...

## - రాష్ట్ర ఎస్సీ మొర్చా ఇంఛార్జి మాజీ ఎంపి మునిస్వామి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ( నిజం చెపుతాం)రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేడ్కర్ ను కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి అడుగడుగునా అవమానించిందని కానీ, బిజెపి అంబేడ్కర్ ను అభిమానించి ఆరాది స్తున్నదని ఎస్సీమోర్చా ఇంఛార్జి మాజీ ఎంపి మునిస్వామి, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.అంబేడ్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా సోమవారం శాసనపల్లి రోడ్డు లో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు ముఖ్య అతితులుగా పాల్గొని మాట్లాడారు.రాజ్యాంగాన్నీ అంబేద్కర్ ఆశయాలను నేర వెరుస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వమేనని అన్నారు.నెహ్రూ కు అంబేడ్కర్ ను రాజ్యాంగ కమిటీలో నియమించడానికి సైతం ఇష్టం లేదనీ గుర్తు చేశారు.అంతేకాకుండా రెండుసార్లు అంబేడ్కర్ పై పనిమనిషిని పోటీ చేయించి ఓడ గొట్టారని అన్నారు.60 ఏళ్ల పాలనలో అంబేడ్కర్ కు భారత రత్న ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.108 సార్లు రాజ్యాంగాకి సవరణలు తీసుకువచ్చి ఎమర్జెన్సీ,రాష్ట్ర పతి పాలనకు ఉపయోగించుకుంది అని విమర్శించారు.కానీ బిజెపి ప్రజల శ్రేయస్సు కోసం కొన్న సవరణలు మాత్రమే చేసిందనీఅన్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షి స్తున్నది బిజెపి మాత్రమే అన్నారు.చంకలో రాహుల్ గాందీ రాజ్యాంగాన్ని పెట్టు కుని రాజ్యాంగానికి తూట్లుపొడుస్తున్నారనీమండిపడ్డారు.ఎస్సిలు ప్రజలకు మరింత చేరువై రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారం లోకి తీసుకురా వాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల కు నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలని అన్నా రు.ప్రతి గ్రామంలోని ఎస్సీ వాడల్లో పార్టీ ముఖ్యనాయకులు, బూత్ కమిటీల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పరిష్ఠ తకు కావలసిన అంశాలను చర్చించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.కొండయ్య,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పి బాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. విజయ్ కుమార్ ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ,,నర్సన్ గౌడ్ ,జిల్లా బిజెపి కార్యదర్శి సుజాత,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ,మండల అధ్యక్షురాలు జ్యోతి సాయిబన్న,జిల్లా పార్టీ నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కీ.శే.జర్నలిస్ట్ వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

హుజూర్ నగర్ ఏప్రిల్ 21 నిజం చెపుతాం న్యూస్ టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ 2021 ఏప్రిల్ 21న కరోనా మహమ్మారి కాటుకు మరణించిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మిత్రుడు వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో కీ.శే. వెంపటి శ్రీనివాసును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ నవాబ్ జాని,బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేంద్ర కుమార్ కొత్తపల్లి మధు సూదన్ కొల్లోజు నాగేంద్రా చారి తదితరులు పాల్గొన్నారు




# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - డి.ఎస్.పి నల్లపు లింగయ్య.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ( నిజం చెపుతాం)ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సోమవారం డి.ఎస్.పి. కార్యాలయంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య బాధితుల నుండి 05 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఏలాంటి ఆవేశాలకు లోనుకారాదు అని ఫిర్యాదుదారులకు డి.ఎస్.పి. సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని డి.ఎస్.పి. తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి. కోరారు.



# హుజూర్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభ

హుజూర్ నగర్ ఏప్రిల్ 21 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనది ఎన్నికల అధికారులు ఎమ్మెస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లు నామినేషన్ పత్రాలను స్వీకరించినారు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జక్కుల వీరయ్య, ఉపాధ్యక్ష పదవికి కుక్క డప్పు సైదులు, ప్రధాన కార్యదర్శి పదవికి బి.నాగేశ్వరరావు(నగేష్ రాథోడ్) జాయింట్ సెక్రెటరీ పదవికి మద్దుల నాగేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ పదవికి కొనతం శ్రీనివాసరెడ్డి కార్యవర్గ సభ్యురాలుగా షేక్ మౌలాబీలు నామినేషన్ దాఖలు చేసినారునామినేషన్ ప్రక్రియ రేపటి వరకు జరుగుతుండడంతో మిగతా పోస్టులకు కూడా భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలు కలవు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# నిజాంసాగర్ ప్రాజెక్టులో దుంకి ఆత్మహత్య చేసుకున్న మృతదేహం

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 21కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో నిజాంసాగర్ ప్రాజెక్టులో దుంకి ఓ వ్యక్తి ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం నిజాంసాగర్ పోలీస్ సిబ్బందికి తెలియగానే ఉటా ఉట్టిగా ప్రాజెక్టు వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్న అతని పేరు అబ్దుల్ సలాం వయసు 37 అతని నివాసం శంకర్ నగర్ బోధన్ మరియు మృతుడి తమ్ముడు అబ్దుల్ రెహమాన్ మేరకు ఎస్సై శివకుమార్ ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు



# ఈనెల 23 నుంచి ర్యాకల్ ఎల్లమ్మ దేవి జాతర

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని ర్యాకల్ లో వెలిసిన ఎల్లమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి ఈనెల 23 తేదీ బుధవారం నుంచి కొనసాగనున్న ఈ జాతర కు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నామని సోమవారం నిర్వాకులు ఒక ప్రకటనలో తెలిపారు ఎల్లమ్మ దేవి కి మొక్కులు తీర్చుకుంటే వివిధ జబ్బుల బారి నుండి చిన్నారులు కుదుటపడుతారని ప్రతీతి ఉండడంతో ఈ జాతరకు జిల్లా ప్రజలె కాకుండా మహారాష్ట్ర కర్ణాటక కామారెడ్డి జిల్లాకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున వచ్చి అమ్మవారిని దర్శించు కుంటారు ఈనెల బుధవారం 23న బోనాల ఊరేగింపు మరుసటి రోజు గురువారం బండ్ల ప్రదర్శన అ మర్నాడు పాచి బండ్ల ప్రదర్శన నిండు జాతర శనివారం 26 తేదీ న కుస్తీ పోటీలు 27 ఆదివారం చివరి రోజు పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు



# 70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల

## - స్ట్రాంగ్ వాటర్ పైప్ లైన్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

## - ప్రజలకు ఎటువంటి సౌకర్యం కలగకుండా పూర్తి చేయాలి,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఏప్రిల్ 21 (నిజం చెపుతాం )చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరియోక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పైప్లైన్ పనులు చేపట్టే సమయంలో పెద్ద పెద్ద బండ రాళ్లు అధికంగా ఉన్నందున జాగ్రత్తగా పనులు చేపట్టాలని 1000 యం యం డయా పైప్ లైన్ వేస్తున్నందున ఎక్కడ కూడా లెవెల్స్ లో కానీ నాణ్యతలో కానీ లోపం జరగకుండా చూడాలని అధికారులని ఆదేశించడం జరిగింది, అదేవిధంగా పైప్ లైన్ పనులు జరుగుతున్న సమయాన కాలనీ ప్రజల సీవరేజ్ పైప్ లైన్ వాటర్ పైప్లైన్ డ్యామేజ్ కాకుండా ప్రయత్నం చేయాలని విరిగిన సందర్భాన కాంట్రాక్టర్ తప్పకుండా విరిగిన పైప్ లైన్ లను వెంటనే రిపేర్ చేయించాల్సిందిగా ఆదేశించడం జరిగింది.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ , బాలకృష్ణ గౌడ్, శ్యామ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, గఫూర్ ,వెంకటేశం గుప్త, సందీప్, మనోజ్, రమేష్, శేఖర్ , మొదలగు వారు పాల్గొన్నారు

# రామచంద్రగూడెం గ్రామానికి వేళ్ళు కాలువకు ఆడంకి తొలగింపు

జనగామ జిల్లా లింగాలఘనపురం ఏప్రిల్ 21 (నిజాం చెపుతం)తెలంగాణ మాజీ ఉపముఖ్య మంత్రివర్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) , ర్ డి ఓ గోపీరామ్ , ఏం ర్ ఓ రవీందర్ ,ఇరిగేషన్ డి ఇ రవీందర్ , కాంట్రాక్టర్ నర్సింహారెడ్డి అందరూ కలిసి జీడికల్ గ్రామం లోని నేరెళ్ల శారదా తోట వద్ద వున్నా రామచంద్రగూడెం గ్రామానికి వేళ్ళు కాలువ ఆగినటువంటి స్థల పెండింగ్ పనులను స్థానిక రైతు తో చర్చించి ఒప్పించి వెంటనే ఆ పెండింగ్ పనులను ప్రారంభిచాలని కాంట్రాక్టర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ భాస్కర్ ,మండల సోషల్ మీడియా కన్వీనర్ దేవరాయ రాజు , మండల నాయకులు గొల్లపల్లి రమేష్ , రామచంద్రగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సాయిరెడ్డి మల్లారెడ్డి గారు, నాయిని సురేందర్ రెడ్డి , గోగుల సురేందర్ రెడ్డి ,ఎంపెల్లి ప్రభాకర్ రెడ్డి , అంజిరెడ్డి ,స్థానిక రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య సమస్యల నివారణకి సమతుల ఆహారం స్వీకరించాలి

## - సంతులిత పౌష్టిక ఆహారంపై ప్రసంగిస్తున్న వైద్యాధికారి డాక్టర్ వి సౌశీల్య,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 21 (నిజం చెపుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఎన్ ఎస్ ఎస్ జీవ శాస్త్రాల ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె. విశ్వనాథ్ కుమార్ కార్యక్రమం సమన్వయం చేయగా, ముఖ్య అతిథిగా ఉప్పల్ పట్టణ ప్రాంతీయ ఆరోగ్య పరిరక్షణ కేంద్రం వైద్యాధికారి డా.సౌశీల్య విచ్చేశారు.ముఖ్య అతిథి, వైద్యాధికారి డా.వి.సౌశీల్య మాట్లాడుతూ మహిళలలో రక్తహీనత , పిల్లలలో పౌష్టికాహార లోపం రాకుండా సమతుల ఆహారం తీసుకోవడం అవసరం అన్నారు. వయస్సు, లింగం, శ్రమస్థాయి ఆధారంగా మన శరీరానికి అవసరమయ్యే పోషక పదార్థాలను తగు పాళ్ళలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు, నీరు మొదలైన పోషకాలను అందించేదే సమతుల ఆహారం అంటారని తెలిపారు.



# పంట బోరులో రాళ్లు వేసిన ఫారెస్ట్ బీట్ అధికారిని సస్పెండ్ చేయాలి





**-మహిళ గిరిజన రైతుకు నష్టపరిహారం ఇప్పించాలి..**
**- పర్ణశాల రాళ్ల గూడెం ప్రధాన రహదారిపై బైఠాయించిన పులి గుండాల గ్రామస్తులు**
**-నిలిచిపోయిన వాహనాలు ప్రయాణికుల ఇక్కట్లు**

చర్ల ఏప్రిల్ 21 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని పర్ణశాల రాళ్ల గూడెం గ్రామం వద్ద పులిగుండాల గ్రామస్తులు సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు..దీంతో భారీగా వాహనాన్ని నిలిచిపోయి ప్రయాణికులు ఇక్కట్లు పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేసి ఓ గిరిజన మహిళ రైతు మిడియం లక్ష్మి పంట బోరు బావిలో ఫారెస్ట్ బీట్ అధికారి రాళ్లు వేయడంతో బోరు పూడిపోయింది దీంతో ఆందోళన చెందిన మహిళ పులిగుండాల గ్రామస్తులకు ఈ విషయాన్ని వివరించింది. దీంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రధాన రహదారిపై బైఠాయించిన,ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ . ఎస్టీ సెల్ జిల్లా నాయకులు సోడి చలపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్ఆర్ఓ పట్టాలు ఇచ్చిందని పంట పొలములో బోరుబావి వేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన మహిళా రైతు మీడియం లక్ష్మి పై కక్షగట్టి ఫారెస్ట్ బీట్ అధికారి వ్యవసాయ బోరులో రాళ్లు వేయడంతో అదిపూడిపోయిందని వారు ఆరోపించారు..బోరుబావిలో రాళ్లు వేసిన ఫారెస్ట్ బీట్ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలని మహిళా రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు..రోడ్డుపై బైఠాయించడంతో భారీగా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు.. సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని వారితో మాట్లాడి ధర్నాను విరమింపజేయాలని చెప్పినప్పటికిని వారు వినలేదు. ఫారెస్ట్ అధికారి డి ఎఫ్ ఓ వచ్చి మహిళా గిరిజన మహిళ రైతుకు న్యాయం చేయాలని మొండికేసి రోడ్డుపై బైఠాయించారు.

# పవర్ లిఫ్టింగ్ జిల్లా క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**- జిల్లా జనరల్ సెక్రటరీ జీవీరామిరెడ్డి**

భద్రాచలం ఏప్రిల్ 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు, మాస్టర్ టీం ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు ( రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్) మాస్టర్ 4 క్యాటగిరిలో 83 కేజీ విభాగంలో 60 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం చాంపియన్షిప్ కూడా కైవసం చేసుకుంది. అలాగే ఈనెల 18 19 తారీకులలో హైదరాబాదులో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 66 కేజీల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, మాస్టర్ 2 విభాగంలో 93 కేజీ కేటగిరీలో భవాని శంకర్ కు రజిత పతకం, ఎం రంగారావుకు మాస్టర్ 2 విభాగంలో 105 కేటగిరీలో బంగారు పతకం సాధించినట్లు జిల్లా జనరల్ సెక్రటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, తన కార్యాలయంలో సోమవారం



అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకు మంచి పేరు తెస్తున్న క్రీడాకారులను మరియు జిమ్ కోచ్ లనుజిల్లా అసోసియేషన్ సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, డివి శంకర్రావు,ఎం,రంగారావు, భవాని శంకర్ పాల్గొన్నారు.

# ఏ హెచ్ ఎస్ బాయ్స్ హాస్టల్ వద్ద డైనింగ్ హాల్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం ఏప్రిల్ 21 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం చర్ల రోడ్ లో ఏ హెచ్ ఎస్ బాయ్స్ హాస్టల్ నందు ఐడిబిఐ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటీడీఏ పీవో రాహుల్.ని ఉపాధ్యాయలు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారుఅనంతరం డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటీడీఏ పీవో రాహుల్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడంజరిగింది. మాట్లాడుతూవిద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని, విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. హాస్టల్ విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఐటిడిఏ పిఓ రాహుల్ ట్రైబల్ వెల్ఫేర్ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ హెచ్ఎం టి నరేందర్, హాస్టల్ పిటి రాంబాబు, ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయిన కుంజా సంతోష్ కుమార్

భద్రాచలం 21 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర స్థాయి కమిటీ ఇటీవల నిర్వహించిన నియామక ప్రక్రియలో భాగంగా, పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు కుంజా సంతోష్ కుమార్ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ కుమార్ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి,తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ కి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సమయంలో, గిరిజనుల హక్కుల కోసం కృషి చేయడం, గిరిజన యువతలో చైతన్యం నింపడం, పార్టీ సిద్ధాంతాలను, పార్టీ కార్యకలాపాలను,



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావజాలాన్ని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోకి తీసుకెళ్లేందుకు తన శక్తివంచనలేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# ఐదు ఏకరాల సుబాబుల్ తోట దగ్ధం





బోనకల్, ఏప్రిల్ 21. నిజం చెపుతా%శీ%:బోనకల్ మండలంలోని రాయన్నపేట గ్రామ శివారులో ఉన్న సుబాబుల్ తోటలో ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రాయన్నపేట గ్రామానికి చెందిన కౌలు రైతు బొమ్మినేని హన్మంతరావుకు చెందిన ఐదు ఎకరాల సుబాబుల్ తోటలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించడంతో స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు అదుపులో కాకపోవడంతో స్థానికులు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు నాలుగున్నర ఏకరాల పైగా మంటలు వ్యాపించడంతో రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత కౌలు రైతు తెలిపారు.

ప్రభుత్వం కౌలురైతును ఆదుకోవాలి

**-కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల రామారావు**
**-ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు**

ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై ఐదు ఎకరాల సుబాబుల్ తోట దగ్ధమైంది. దీంతో కౌలు రైతుకు తీవ్ర నష్టవాటిల్లింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి కౌలురైతును ఆదుకోవాలి. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు మండల రైతాంగానికి అందుబాటులో ఉండాలి. పోలీసు అధికారులు కూడా వేసవికాలం రైతులకు అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలి.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం ఏప్రిల్ 21 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలంలో తాహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మండలంలోని 46 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి .చెక్కులను మండల అధికారులు మరియు మండల నాయకులు సమన్వయంతో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**- మాడ్గుల తహసిల్దార్ వినయ్ సాగర్...**

మాడ్గుల ఏప్రిల్ 21 (నిజం చెపుతాం):రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి 2025 చట్టంపై మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 25న ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి పై కొత్తగా వచ్చిన ఆర్ ఓ ఆర్ చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికార పార్టీ నాయకులు,యువజన సంఘాలు,మహిళా సంఘాలు,పుర ప్రముఖులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన అంకుబాబు

భద్రాద్రి కొత్తగూడెం (చెపుతాం):లక్ష్మీదేవి పల్లి మండల పరిషత్ నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించినఅంకుబాబు ను సోమవారం పలువురు సన్మానించారు. ఈ క్రమంలో లక్ష్మీదేవి పల్లి సిపిఐ మండల సహాయ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ నునావత్ గోవింద్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ వారిని సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నునావత్ బాలు. ఏఐఎస్ఎఫ్. నాయకులు. రాజు,మాజీ సర్పంచ్ సుక్కియనాయక్, అమాలి సంఘం నాయకులు రమణయ్య,అగర్వాల్ సతీష్, బానోత్ లక్యా, ఆర్ఎంపీ డాక్టర్ జరుపుల మల్చూర్, ఎంపీ ఓ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ సూదిని తిరుమల్ రెడ్డి

మాడ్గుల ఏప్రిల్ 21(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆవరణలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ చైర్మన్ షూదిని పట్టాభి తిరుమలరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రం వల్ల రైతన్నలు లబ్ధి పొందేలా తేమశాతం తక్కువగా ఉంటే గిట్టుబాటు ధరతోపాటు ప్రభుత్వం సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున రైతన్నలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం రైతన్నలు వడ్లను తీసుకురావాలని ఈ కేంద్రంలో దొడ్డు,సన్నాల వడ్లను కొనుగోలు చేస్తున్నందున రైతన్నలు ప్రైవేట్ మిల్లులకు,దళారులకు అమ్మకుండా రైతన్నలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వడ్లు అమ్మి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండ్



డైరెక్టర్లు బొజ్జ జగ్పాల్ రెడ్డి,రమేష్,సత్తిరెడ్డి, కొప్పుల జగన్ గౌడ్ సీఈఓ యాదయ్య,ప్యాక్స్ ఉద్యోగి చంద్రయ్య గౌడ్ రైతులు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడి అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేత

మాడ్గుల ఏప్రిల్ 21 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి గ్రామంలోని అంజనేయ స్వామి గుడి అభివృద్ధి కొరకు అదే గ్రామానికి చెందిన కావేటి సుధ శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని సోమవారం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు తాజా మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయ గురునాథ,శివ గౌడ్, ఆంజనేయులు,నరసింహ, బిక్షపతి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు



భద్రాచలం ఏప్రిల్ 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేసీఆర్ కి,పార్టీ కార్యకర్తలకు వారిధిగా ఉంటాను నేనుకార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి నేను తీసుకెళ్తాను.ఏ చిన్న అవసరమున్నా నన్ను కార్యకర్తలు సంప్రదించవచ్చుకార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానుతెలంగాణను కాపాడడమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యం కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందిఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదుఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్.మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దుకాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందిఅప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్ధాలు చెబుతున్నారు2004లో చచ్చిన పీనుగలా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చింది2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందివందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టుకొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదులక్షా 60 వేల కోట్లుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారుతెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని చెబుతున్నారుతెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు పెట్టిందిఆ 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణ మాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారుకానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదు మరి ఈ 10 వేల కోట్లు ఎక్కడ పోయినట్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలిప్రస్తుత పాలకులు చూడడానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు..కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగాకాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందిఅధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదుఅన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత కేసీఆర్ దిరాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారుసీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారుతెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్షతెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందిభద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన ద్రోహిభద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదేఅలాంటి ద్రోహులను చాలా చూశాం..కుట్రలను చూశాంబీఆర్ఎస్ కార్యకర్తలు ఏమరపాటుగా ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ తెలంగాణను ఆగం చేస్తుందిమోసపోతే గోస పడుతారని కేసీఆర్ పదే పదే అన్నారు.

# రజతోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయండి





**- బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో జెండా ఆవిష్కరణ చేసిన**
**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క..**
**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కఘన స్వాగతం పలికిన భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ రజతోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని వాడవాడల నుంచిర్టీ అధ్యక్షులు రేగా కాంతారావుమరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు...అనంతరం మణుగూరు బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో జెండా ఆవిష్కరణ చేసిన కల్వకుంట్ల కవితక్క..ప్రజలకు పార్టీకి మధ్య అనుబంధం తప్పకుండా ఉండాలని,ఉద్యమకారులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరిలో ఉత్తేజం నింపడానికి వాళ్లందర్నీ కలిసి వాళ్లలో ఉద్యమ ఉత్సాహాన్ని ఎల్లప్పుడూ ఉండేలా కృషి చేస్తామని కల్వకుంట్ల కవితక్క తెలియజేశారు...తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ మరికొద్ది రోజుల్లో అనగా 27/04/2025వ తేదీన నిర్వహించబోయే రజతోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని వాడవాడల నుంచి జనం,జన సముద్రంలా కదలి రావాలని రజతోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కవితక్క బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందరికీ సవినయంగా తెలియజేయడం జరిగింది...అనంతరం పవన్ నాయక్ ప్రతాప్ ఏర్పాటుచేసిన తేనీటి విందులో పాల్గొని,అనంతరం ఎక్సలెంట్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ సార్ ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని ఎంతో విజయవంతం చేశారు...

# నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులు

**- స్కూల్ అడ్మిషన్స్ కొరకు ఇంటింటా తిరుగుతూ పాఠశాల గొప్పదనాన్ని ప్రజలకు వివరిస్తున్న ఎంపిపియస్ కాజ్జర్ల ఉపాధ్యాయు బృందం**



తలమడుగు ఏప్రిల్ 21( నిజం చెపుతాం ): ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా అన్ని రకాలుగా ముందు ఉంటున్నాయి ఆ కోవలోకి చెందిందే తలమడుగు మండలం లోని కాజ్జర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాజ్జర్ల. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టపడే ఉన్నంతవంతులైన ఉపాధ్యాయుల బృందం కలిగి ఉంది.సోమవారం కాజ్జర్ల గ్రామం లో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమనీకి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు లతో కలసి గ్రామం లో ఇంటింటా తిరుగుతూ పాఠశాల యొక్క ప్రాముఖ్యత సాధించిన విజయాలను తెలుపుతూ ప్రచారం కొనసాగించారు.మాజీ సర్పంచ్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల గురుకులాల్లో 9 విద్యార్థులు సీట్లు సాధించడం జరిగిందని ఉచిత పుస్తకాలు భోజనం యూనిఫామ్ ముఖ్యం గా ఆర్టిఫిషయల్ ఇంటిలిజెన్సీ ద్వారా విద్య బోధన అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కొమ్ము జ్యోతి గారు మాట్లాడుతూ అన్ని రకాల వసతులు మంచి విద్యాబోధన అందిస్తూ పిల్లల అభిరుచి కి అనుగుణంగా విద్య ను అందిస్తున్నాం అని కాజ్జర్ల పాఠశాల ఇప్పటి వరకు చాలా విద్యార్థులు గురుకుల సీట్లు పొందడం జరిగింది తల్లి తండ్రులు లక్షలు ఖర్చు చేసి ప్రైవేట్ బోధన కంటే ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య బోధన ను అందిస్తున్నాం అని ఈ విషయాన్నీ తల్లి తండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పాలని కోరారు. ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాల మధ్య గల వ్యత్యాసం వివరిస్తూ అర్హులైన పిల్లలను బడికి పంపాలని అందరికి వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శంకర్ సంతోషి శ్రీలత మీనాక్షి ఎలిజిబిత్రాణి పాల్గొన్నారు

# ఏసీబీ వలలో పట్టుబడ్డ సి ఐ. మీడియా రిపోర్టర్

**- ఏసీబీ అధికారి వై. రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్లో భూ వివాదం కేసులో లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా, స్థానిక సీఐ సామ సతీష్ కుమార్, మీడియా రిపోర్టర్ గోపి అనే ఇద్దరు వ్యక్తుల్ని అత్యంత చాకచక్యంగా ఎసిబి డిఎస్పి వై. రమేష్ సోమవారం అరెస్టు చేసి అదుపులో తీసుకోవడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ డీఎస్పీ వై రమేష్ మాట్లాడుతూ...... మణుగూరు మండలం గుట్ట మల్లారం ప్రాంతంలో ప్రభుత్వ భూమిని నలుగురు వ్యక్తులు స్వాధీనం చేసుకొని అదే భూమిని అమ్మకానికి చూపినట్లు అని పేర్కొన్నారు. ఆ భూమిని కొనుగోలు చేసిన నలుగురు వ్యక్తులు, ప్లాట్లుగా తయారుచేసి ఈ భూమి అమ్ముచుండగా భూమికి సంబంధించిన బాధితులు స్థానిక తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. విషయంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అక్కడ పరిష్కారం కాకపోవడంతో ,బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఆ భూమిని స్వాధీనం చేసుకున్న నలుగురు వ్యక్తులపై మణుగూరు సిఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించినట్టు ఆయన పేర్కొన్నారు. ఆ భూమిని కొనుగోలు చేసిన బేతంచెర్ల వెంకటేశ్వర్లు ఆయన అల్లుడు శ్రీనివాసరావు ను సిఐ బెదిరించి నాలుగు లక్షల రూపాయలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు డిఎస్పి పేర్కొన్నారు. లేదంటే మీపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తానని బెదిరించినట్లు డిఎస్పి పేర్కొన్నారు. బేతంచెర్ల వెంకటేశ్వర్లు వాళ్ళ అల్లుడు శ్రీనివాసరావు సిఐ కి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వడానికి మధ్యవర్తి గోపి ద్వారా ఒప్పందం కుదిరినట్టు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే గోపి ద్వారా సిఐ కు మూడు లక్షల రూపాయలు మధ్య వర్తి గోపి కి అప్ప చెప్పినట్లు డిఎస్పి తెలిపారు. మిగిలి ఉన్న లక్ష రూపాయలను ఈరోజు సోమవారం ఉదయం బేతంచెర్ల వెంకటేశ్వర్లు అలియాస్ గిన్నెలు కొట్టు వెంకటేశ్వర్లు షాపులో మధ్యవర్తి గోపికి లక్ష రూపాయలు లంచంగా ఇస్తుండగా ఖమ్మం ఏసీబీ ఆధ్వర్యంలో మా టీం రెడ్ హ్యాండెడ్ గా గోపి దగ్గర నుంచి డబ్బులు గోపిని స్వాధీనం చేసుకొని ఆ తర్వాత సీఐని అదుపులో తీసుకున్నట్లు డిఎస్పి వై రమేష్ పేర్కొన్నారు. ఏసీబీ ద్వారా ఇచ్చిన నోట్ల కట్టలకు వేలిముద్రలతో సహా అన్ని ఆధారాలతో సిఐని మీడియా రిపోర్టర్ గోపిని అరెస్టు చేయడం జరిగిందని డిఎస్పీ పేర్కొన్నారు. అరెస్టు చేసిన నిందితులపై సెక్షన్ 318 (4) సెక్షన్ 329 (3) బి.ఎన్.ఎస్ తెలంగాణ స్టేట్ గేమింగ్ సవరణ చట్టం సెక్షన్ (5) క్రింద కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితులపై మాఏసీబీ అధికారులు మా టీం సభ్యులు రసాయనిక పరీక్షలు చేసి అన్ని అభియోగాలు మోపి బలమైన ఆధారాలతో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డిఎస్పి వై రమేష్ పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి ఏ రూపంలో ఉన్నఏ అధికారైన ఏసీబీ అధికారులను బాధితులు ఆశ్రయించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బాధితులకు ఏసీబీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎవరైనా భయపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అవినీతికి పాల్పడే వ్యక్తుల వివరాలు వెల్లడించిన వాళ్ళ పేర్లను చాలా అత్యంత గోప్యంగా ఉంచుతామని అని తెలిపారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏమైనా కేసులు నమోదు చేస్తారని భయపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అటువంటి పోలీస్ అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసి అరెస్టు కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే ఏసీబీకి ఫిర్యాదు చేసిన వ్యక్తులపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఏసీబీ ని ఆశ్రయించడం వల్ల పనులు ఆగిపోతాయని భయపడాల్సిన అవసరం లేదని బాధితులకు అండగా ఏసీబీ ఎప్పుడు తోడుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజా వాణి దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వద్దు



నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 21( నిజం చెబుతాం ప్రతినిధి) ప్రజావాణి దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. ప్రతి సోమవారము ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్యలో, దూర ప్రాంత ప్రజలు 91005 77132 ను సంప్రదించడం ద్వారా తమ సమస్యలను తెలుపవచ్చునన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి...

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**




నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 21(నిజం చెపుతాము ప్రతినిధి)రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సీఎంఆర్ బకాయిలను చెల్లించకుంటే చర్యలు తప్పవు





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 21( నిజం చెబుతాం ప్రతినిధి) జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా లేని యెడలచర్యలు తప్పవని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బైంసా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో మిల్లర్లు ప్రాసెసింగ్‌కు తీసుకున్న ధాన్యానికి సంబంధించి బకాయిలు ఇంకా చెల్లించకపోవడాన్ని గుర్తు చేశారు. రైస్ మిల్లర్ల వారీగా పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించాలన్నారు. గడువు లోపు చెల్లించని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డు రూమ్, సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, సివిల్ సప్లై డీఎం సుధాకర్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# విష్ణుపురి కాలనీ వరద ముప్పులో: మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై నివాసితుల ఆవేదన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీ వర్షాకాలం దరిచేరగానే వరద ముప్పుకు గురవుతూ, కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తోంది. వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించి ప్రజల జీవన విధానాన్ని ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలనీ నివాసితులు ఇప్పటికే పలు మార్లు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి ప్రత్యక్ష చర్యలు చేపట్టకపోవడంతో వారు అసంతృప్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో, విష్ణుపురి కాలనీ ప్రెసిడెంట్ అమర్నాథ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, మహిళలు, స్థానిక నాయకులు, వివిధ పార్టీలకు సంబందించిన నాయకులు,మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని సంబంధిత అధికారులకు సమస్యను మరోసారి వివరించారు. ఈ అంశంపై పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్పందిస్తూ, "వర్షాకాలానికి ముందే సంబంధిత పనులను పూర్తి చేసి, కాలనీ ప్రజలు మళ్లీ వరద ముప్పుకు గురికాకుండా చూడాలి